


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 28 అక్టోబర్ 2025

పేజీలు 13




ఆత్మకూరు చెరువును పరిశీలించిన

# జిల్లా కలెక్టర్

- మొరవ కాలువను పటిష్ట పరచడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మొరవ కాలువను పటిష్ట పరచడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా జీడి నెల్లూరు మండలంలో సుమారు 26 చెరువులు పూర్తిగా నిండాయి అందులో భాగంగా ఈరోజ మెంథా తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తదితరులు ఆత్మకూరు చెరువు మొరవను పరిశీలించారు, మొరవను పటిష్ట పరచి ఎంత నిధులు అవసరమో సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు, సుమారు 20 లక్షల నుండి 25 లక్షల వరకు నిధులు అవసరమని ఇంజనీర్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ చెరువు ద్వారా మిగతా 2లో..



# తీరంలో మొంథా వణుకు

## తూపిలిపాలెం వద్ద సముద్రతీరంలో అల్లకల్లోలం

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షం

ఆక్వా రైతులకు ముచ్చెమటలు పట్టిస్తున్న తుఫాన్



**వాకాడు, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం సోమవారం తీవ్ర వాయుగుండంగా మారడంతో సముద్రం అల్లకల్లోలంగా మారి తీరం తరుక్కుపోతుంది. దీంతో తీర ప్రాంత మత్స్యకారులు, ప్రజల్లో వణుకు పుట్టుకొస్తుంది. ఉదయం నుంచి తీరంలో ఈదురు గాలులు, ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. వాకాడు మండలంలో తీర ప్రాంతం 44 కిలోమీటర్లు విస్తరించి ఉంది. అందులో తూపిలిపాళెం, పామంజి, కొండూరుపాళెం, అంజలాపురం, దుగ్గరాజపట్నం, శ్రీనివాసపురం, పంబలి, పులింజేరివారిపాళెం, మొనపాళెం, ఓడపాళెం, వైటుప్పం, చినతోట, పూడికుప్పం, పూడిరాయిదొరువు, మాధవాపురం, నవాబుపేట, - తానాకట్ట, పున్నవానితిప్ప, గ్రామాల వద్ద సముద్ర తీరం భీకర శబ్దాలతో ఉవ్వెత్తున ఎగిసి పడుతూ ఆయా గ్రామల ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. మిగతా 5లో..



# నారావారిపల్లి పరిసర ప్రాంతాల్లో గజరాజుల తిష్ఠ

పంట పొలాలను నాశనం చేస్తున్న ఏనుగులు

నిన్న చిన్న రామాపురం...

నేడు భీమవరం ప్రాంతాల్లో సంచరిస్తున్న ఏనుగులు

ఓవైపు వర్షాలు మరోవైపు గజరాజుల దాడులు


భయాందోళనలో స్థానిక ప్రజలు

## కంటిమీద కునుకు లేకుండా జాగారం చేస్తున్న రైతులు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** అదిగో ఏనుగులు.. ఇదిగో ఏనుగులు... అంటూ భయాందోళన చెందుతూ సాయంత్రం అయితే తలుపులు వేసుకుంటున్న ఆ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కు మంటూ భయాందోళనలో జీవనం చేస్తున్నారు. ఇది ఎక్కడో అంటే పప్పులో కాలేసినట్టే.. ఇది సాక్షాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వగ్రామమైన నారావారి పల్లి పరిసర ప్రాంతాల్లో జీవిస్తున్న రైతుల స్థానిక ప్రజల మనోవేదన. మిగతా 5లో..

మొంథా తుఫాను పట్ల ఎలాంటి

# భయాందోళన అవసరం లేదు



- జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** "మొంథా " తుఫాను వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ వాటిల్లే అవకాశం లేకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన సహాయక చర్యలు అందించేందుకు అప్రమత్తంగా ఉందని. తుఫాను పట్ల మిగతా 2లో..

లక్షలాదిమందికి వైకుంఠ ఏకాదశి

# దర్శనం కల్పించాము..




భూమన కరుణాకరరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ,చిత్తూరు జిల్లాలు అధ్యక్షుడు, టీటీడీ మాజీ చైర్మన్

వివరాలు 2లో

# లక్షలాదిమందికి వైకుంఠ ఏకాదశి దర్శనం కల్పించాము..

**తిరుపతి,రెవెన్యూ,మేజర్ న్యూస్.** తిరుపతిలోని పద్మావతి పురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాజీ టిటిడి చైర్మన్ మాట్లాడుతూ 26 మంది పీఠాధిపతులతో, వైఖానస ఆగమ సలహాలు మేరకు 10 రోజులు వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం ఏర్పాటు చేశాము. 32 మంది ప్రముఖులు తో చర్చించిన తర్వాతనే వైకుంఠ ద్వార దర్శనం 10 రోజులు పాటు ఉండే విధముగా చర్యలు తీసుకున్నాము. ఆరోజు పీఠాధిపతులు ఇచ్చిన సూచనలు ఇప్పుడు తప్పు ఎలా అవుతుంది. 2020 లో జగన్ మోహన్ రెడ్డి సీఎం గా ఉండగా పదిరోజులు పాటు వైకుంఠ ఏకాదశి పదిరోజులు దర్శనం అందుబాటులోకి తీసుకు వచ్చాము. కృష్ణ మూర్తి వైద్యనాథన్ అప్పుడు బోర్డు సభ్యులుగా ఆనాడు ఉన్నారు, ఇప్పుడు కూడా ఉన్నారు. శృంగేరీ మఠం, ఆండవాన్ వన్ మఠం, త్రిదండి ,ఉత్తరాది, వ్యాసారాజ మఠం, పేజావర్ మఠం, అహోబిల మఠం పీఠాధిపతులు సూచనలు సలహాలు తీసుకునే ఈ నిర్ణయం ఆనాడు తీసుకున్నాము. కానీ ఇప్పుడు ద్రావిడ సంప్రదాయం అంటూ కొత్తపల్లవి అందుకున్నారు. ద్రావిడ సంప్రదాయం కొనసాగించ వద్దు అని ప్రస్తుత టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు వితండ వాదం చేస్తున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా గత ఏడాది 6మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు ఈ దారుణం మీ పరిపాలన లోపం వల్ల జరిగింది. తిరుమలలో 10 సార్లు, 12 సార్లు ఏడాదికి జరిగేవి, కాలానికి అను గుణంగా పూర్వ కాలం నిర్ణయాల్లో మార్పులు వచ్చాయి.

**గరుడ సేవ పున్నమి గరుడ సేవ మా హయంలో ప్రారంభించాము..**

పుష్కరిణీ హారతి, పుష్పాలంకరణ సేవ మేము తీసుకు వచ్చాము ఈరోజు మీరు మార్పులు చేయగలరా.. మీ నిర్ణయం వల్ల 10 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనాన్ని దూరం చేస్తున్నారు. మీ ఒత్తిడి వల్లే ఆగమ శాస్త్ర సలహాదారులు తలొగ్గారు, రెండు రోజులకు తగ్గించాలనే అలోచన మానుకోవాలి. స్థానికులకు దైవ దర్శనం దూరం చేయాలని చూస్తున్నారు. గత నాలుగేళ్ల నుంచి పదిరోజులు పాటు వైకుంఠ ఏకాదశి నాడు ద్వార దర్శనం లక్షలాది మంది భక్తులు వచ్చినా మేము సమర్ధవంతంగా నిర్వహించాము. ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు అప్పుడు ఉన్న ఈవో నే ఇప్పుడూ ఉన్నారు. శ్రీరంగం ద్రావిడ సంస్కృతి అంటూ తెరపైకి తీసుకు వస్తున్నారు. మనం ద్రావిడులు అంటూ వేరు చేయడం సరికాదు, వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం నడుస్తోంది. రెండు రోజులకే కుదించాలని చేస్తున్న కుట్ర మానుకోవాలి. లేకుంటే 110 కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసినట్లే అవుతుంది అని తెలియజేశారు.

# మొంథా తుఫాను పట్ల ఎలాంటి భయాందోళన అవసరం లేదు

మొదటిపేజీ తరువాయి

భయభ్రాంతులను చేసే పుకార్లను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలకు సూచించారు. ఈ నెల 28, 29 తేదీల్లో "మొంథా"తుఫాన్ ప్రభావం జిల్లాకు కూడా ఉండడంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రాష్ట్ర వాతావరణ విఫత్తుల నియంత్రణ శాఖ రెడ్ అలెర్ట్ ను ప్రకటించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ పలు హెచ్చరికలను కూడా జారీ చేశారు. తుపాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రధానంగా పలు సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే పుకార్లను నమ్మవద్దు, ప్రశాంతంగా ఉండండి, భయాందోళన అవసరం లేదు, అత్యవసర కమ్యూనికేషన్ కోసం మీ మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసుకుంటూ ఉండండి, వాతావరణ హెచ్చరికలు కోసం ఎస్ఎంఎస్ లను గమనిస్తూ ఉండండి, మీ భద్రత మనుగడ కోసం అవసరమైన వస్తువులతో "అత్యవసర వస్తు సామగ్రిని" సిద్ధం చేసుకోండి. ప్రభుత్వ అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్ళలని, ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి, అన్ని ఎలక్ట్రికల్ ఉపకరణాలు గ్యాస్ కనెక్షలను తీసివేయండి. తలుపులు మరియు కిటికీలు మూసి ఉంచాలని, మీ ఇల్లు సురక్షితం కాకపోతే, తుపాను ప్రారంభం కాకముందే సురక్షితమైన ఆశ్రయం, షెల్టర్ కు చేరుకోండి,పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు స్తంభాల కింద ఎప్పుడూ ఉండకండని, పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాడును విప్పి వాటిని వదిలివేయండని, అత్యవసర సహాయ సమాచారం నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలోని కంట్రోల్ రూంతో పాటు చిత్తూరు, పలమ నేరు, నగరి, కుప్పం ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యా లయం, చిత్తూరు కంట్రోల్ రూమ్ : 08572-242777, ఆర్డీవో కార్యాలయం, చిత్తూరు : 6302905772 ఆర్డీవో కార్యాలయం, పలమనేరు: 9491074510,ఆర్డీవో కార్యాలయం, నగరి : 9491803680,ఆర్డీవో కార్యాలయం, కుప్పం : 9491074513, 6303024467, అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నెంబర్లు : 112, 1070, 1800 425 0101 లకు కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఆత్మకూరు చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్

మొదటిపేజీ తరువాయి

సుమారు 300 ఎకారాల రైతులకు సాగునీరు అందుతుందని, ఎల్లాపల్లి చెరువు, వంక, నీవా కాలవ ఈ చెరువు సమీపన ఉన్నాయని సంబంధిత అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు ఆనంద రెడ్డి, సుగుణాకర్ రావు, ఎమ్మార్వో, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం జలాశయంలో రెండు గేట్లు ద్వారా నీటి విడుదల



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం ఆమ్మపల్లి పంచాయతీ లో ఉన్న కృష్ణాపురం జలాశయం మొదటి, రెండవ గేట్లు ఒక అడుగు పైకి లేపి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన ఏఈ రాజీవ్ భాస్కర్ తెలిపారు. రాత్రి కురిసిన భారీ వర్షానికి నీరు చేరడంతో గేట్లు ద్వారా సముద్రానికి విడుదల చేశారు. కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, అధికారులు ఎప్పటికప్పుడు డ్యామ్ ని పరిశీలిస్తున్నారు.

## మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను సత్కరించిన జబ్బాల శ్రీనివాసులు..



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** బిజెపి సీనియర్ నేత,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రే యను సౌత్ ఇండియా ఓబిసి అధ్యక్షుడు,ఏపీ షెఫర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు, ఏపీ కురుబ కురుమ కురువ సంఘం అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన దత్తాత్రేయను శాలువా,జ్ఞాపికను ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం జాతీయ ఓబీసీ బీజేపీ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ ను కలిసి ఈ నెల 12న విజయవాడలో జరిగిన ఓబీసీ సెమినార్ విషయాలు తీసుకున్న నిర్ణయాల గురించి ఆయనకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ నాయకుడు గుజ్జ కృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు భూపేష్ సాగర్,విద్యార్థి సంఘం నాయకుడు రామకృష్ణ, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజం అందరి బాధ్యత



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అవినీతి రహిత సమాజ నిర్మా ణంలో అందరూ భాగ స్వాములై బాధ్యతగా వ్యవహరించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ సోమవారం రామరంజన్ ముఖర్జీ హాల్లో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ సమాజం లోని అన్ని వర్గాలలో సమగ్రత, పారదర్శకత, జవాబుదారీతనం నైతిక బాధ్యత విలువలను ప్రోత్సహించడమే ఈ విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ముఖ్య ఉద్దేమని మాజీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎం వి ఎస్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంస్కృత వర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, మాజీ ఎస్పీ ఎంవిఎస్ స్వామి ముఖ్యఅతిథిగా హాజరుకాగా రిజిస్ట్రార్ కెవి. వెంకట నారా యణరావు అతిథిగా పాల్గొని విలువైన మార్గదర్శకత్వాన్ని అందించారు. విసి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అప్రమత్తంగా ఉండి జీవితంలో అన్ని అంశాలలో పారదర్శకత కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మాజీ ఎస్పీ స్వామి మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ సమగ్రతను ప్రోత్సహించడంలో అవినీతిని నిరోధించడంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ సత్యనారాయణ ఆచార్య, కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. చారుకేష్ అదనపు కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. శేఖర్ రెడ్డి, బోధనా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పిహెచ్‌డి పండితులు పాల్గొన్నారు.

# బలిజ భవన నిర్మాణమే..ప్రధాన లక్ష్యం

అధ్యక్షుడు శ్రీనివాసులు



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** బలిజ భావన నిర్మాణమే కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశమని బలిజ భవన డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు వసంత శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక ఓ ప్రైవేట్ హెూటల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తిరుపతిలో పేద బలిజ విద్యార్థులు హాస్టల్ వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని, అదే విధంగా పేద బలిజలు సైతం పెళ్లిళ్ల ఫంక్షన్ లు చేసుకోవడానికి ప్రైవేట్ ఫంక్షన్ హాళ్ళకు బాడుగ కట్టలేక ఇబ్బందు లు పడుతున్నార న్నారు.కావున వీలైనంత త్వరగా బలిజ భవన్ నిర్మాణం పూర్తి చేయడానికి కమిటీ కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ విషయంపై ఈ మధ్యన తిరుపతి పర్యటన విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి బలిజ భవన్ నిర్మాణం పూర్తికి సహకరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి బీసీ కార్పొరేషన్ వారికి పంపించడం జరిగింది అన్నారు.వారు పై లెటర్ పై స్పందించి కొత్తగా భవన నిర్మాణానికి మూడు కోట్ల 40 లక్షల రూపాయలుగా అంచనా వేసి పూర్తి సమాచారంతో ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగింది అన్నారు. అనంతరం టిడిపి నేత కోడూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ తిరుపతిలో బలిజలకు ఏ సమస్య ఎదురైనా కమి టీకి తెలియజేస్తే వెంటనే స్పందించి న్యాయం చేయడానికి కృషి చేస్తామన్నారు. బలిజ భవన్ నిర్మాణానికి తన వంతుగా 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ తెలిపారు.ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు బుట్టా నాగరాజు రాయల్,ఆర్పీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రాయల్, బుల్లెట్ రమణ, దేపూరు భాస్కర్,విజయ్ కుమార్,మధు రాయల్, క్రికెట్ విజయ్ కుమార్, ఆముదాల తులసీరామ్, దుద్దేల బాబు, సింగంశెట్టి సుబ్బరామయ్య,పాతకం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## రాయల్ చెరువుకు క్రమంగా వరద ఉధృతి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపు రం మండలం లోని మంతా తుఫాన్ వలన కురుస్తున్న వర్షానికి రాయల్ చెరువుకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతుంది ఇప్పటివరకు సుమారు రాయల్ చెరువులో 40 శాతం నీరు నెట్టు తిరిగేసాక అధికారులు వెల్లడిస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిస్తే వరద ఉధృతి పెరిగి రాయల్ చెరువులో నీటిమట్టం పెరిగే అవకాశం ఉంది రాయల చెరువులో నీటిమట్టం పెరిగితే చట్టతూరు కారేపల్లి సురవారిపల్లి గొల్లపల్లి రాయల్ చెరువు పేట రైతుల పొలాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది తాసిల్దార్ మధుసూదన్ రావు ఎస్సై భక్తవత్సలం ఎంపీడీవో శ్రీనివాసులు, ముంపు గ్రామాలకు వెళ్లి ప్రజలు అప్రమత్తం చేస్తున్నారు ముంపు గ్రామాల ప్రజలకు ఎటువంటి ప్రమాదం లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు అధికారులుచేపడుతున్నారు.

## ఎస్వీయూ పూర్వవిద్యార్థి విజ్ఞాన్ పురస్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పూర్వ విద్యార్థి జాతీయస్థాయిలో రాణించి రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారం అందుకోవడం యూనివర్సిటీకే గర్వకారణమని విసి ప్రొఫెసర్ తాత నర్సింగరావు అన్నారు. నాగపూర్ లోని నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకట మోహన్ కు పర్యావరణ శాస్త్ర రంగంలో రాష్ట్రీయ విజ్ఞాన పురస్కారం- విజ్ఞాన్ శ్రీ2025 అవార్డు లభించింది. ఈ సందర్భంగా విసీ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక పురస్కారం యూనివర్సిటీకి రావడం అభినందనీయమన్నారు. ఎస్వీయూ మాజీ ఉపకులపతి ఆచార్య ఎస్ జయరామిరెడ్డి కుమారుడుగా తండ్రి విద్యా పరిశోధన వారసత్వాన్ని కొనసాగిస్తూ భావి భారత పరిశోధకులకు ఆయన స్ఫూర్తిని ఇచ్చారని విసీ కొనియాడారు. పర్యావరణ శాస్త్రం, ఇంజనీరింగ్ రంగాలలో డాక్టర్ మోహన్ చేసిన అత్యుత్తమ కృషి, ప్రపంచ స్థాయిలో విశ్వవిద్యాలయానికి ఇంకా అపారమైన కీర్తి లభిస్తుందని, దీనిని యువ పరిశోధకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. డాక్టర్ ఎస్ వెంకట మోహన్‌కు అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేని కలసిన ధర్మకర్తల మండలి సభ్యులు



**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌ను కలసి ఘనంగా సత్కరించారు. సోమవారం ఉదయం ఆయన నివాసంలో ఎమ్మెల్యేని కలసిన కమిటీ సబ్యులు తమను ఎంపిక చేసినందుకు ధన్యవాదలు తెలిపారు. గూడూరు పట్టణం రాజా వీధి నందు ఉన్న ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం, నూతనంగా ఎన్నికైన నూతన కమిటీ దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నూతన కమిటీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ కంటి రామ్మోహన్ రావు, సభ్యులు పేపళ్ల అమరయ్య నాయుడు, మంగళపూర్ గోపాల్, పర్వతాల నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణముఖి బ్యారేజీ, కాజ్ వే ను పరిశీలించిన డిఎస్పీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** తుఫాను ప్రభావంతో అధికార యంత్రాంగం అప్రమవడంతోపాటు వాకాడు వద్దనున్న స్వర్ణముఖి బ్యారేజీలో వరద ప్రవాహాన్ని సోమవారం గూడూరు డిఎస్పి గీత కుమారి పరిశీలించారు. అదేవిధంగా డీఎస్పీ గీత కుమారి బాలిరెడ్డిపాలెం – గంగన్నపాలెం గ్రామాల మధ్య స్వర్ణముఖి కాజు వే వంతెనను పరిశీలించారు. డిఎస్పి తో పాటు సీఐ హుస్సేన్, సిబ్బంది ఉన్నారు.

## కోగిలి శివాలయంలో ప్రత్యేక పూజలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** కార్తీకకమాసం మొదటి సోమవారం సందర్భంగా మండలంలోని పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మతసామరస్యానికి ప్రతీకగా ముస్లింలు,హిందువులు కలిసి కోగిలిలో నిర్మించిన శివాలయంలో కార్తీకమాస శోభ సంతరించుకుంది. అర్చకులు ఆలయంలోని మూల విరాట్‌కు ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు.భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.కార్తీక దీప కాంతులతో ఆలయం ప్రత్యేక శోభను సంతరించుకుంది.స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ,ప్రసాదాలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కొండమల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి సోమవారం అభిషేక పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## దేవస్థానం బోర్డు సభ్యులు గోపీనాథ్‌కు సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ముస్లిం మైనారిటీ నాయకులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించిన గాదిపాకుల గోపీనాథ్‌ని ముస్లిం మైనారిటీలు ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబం న్యాయం చేస్తారు అనేదానికే నిదర్శనం గోపీనాథ్ ని ట్రస్ట్ బోర్డు సభ్యుడుగా నియమించడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాకిర్ అలీ, ఖాదర్ భాష, షఫీ, ఖలీల్, ఫ్రూట్ మీర్జా, షేక్ జహీర్ అహ్మద్, మస్తాన్, మీర్జా, రఫీ బాయ్ ,ఖాదర్ వలీ, సాజిద్, నయీమ్, జావిద్, రాజా ఇర్ఫాన్, షాహిద్. కోపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ దొరబాబు. ఓ. మధుసూదన్ రావు తదితర నాయకులు ఈసన్మానంలో పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి పట్టణం షణ్ముఖ సుబ్రహ్మణ్యం స్వామికి స్కంద షష్టి విశేష పూజలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి పట్టణం తేరి వీధిలో షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి సోమవారం స్కంద షష్టి విశేషమైన రోజుగా భావించి ప్రత్యేక పూజలు విశేషాలు అన్నదానాలు, హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వేద అర్చకులు మాట్లాడుతూ స్కంద సష్టి అనేది స్వామివారికి ఎంతో విశేషమైన రోజుగా భావిస్తూ నెల వారి కీర్తిక కన్నా ఎంతో విశేషమైన రోజు అని ఈరోజు స్వామివారిని బంగారు కవచంతో అలంకరించారు. చందన అలంకారం అలంకరించి భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేసి భక్తులు తెచ్చినటువంటి తీర్థ ప్రసాదాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు, తేరి వీధి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుక్కడు తాగు నీళ్ల కోసం అల్లాడుతున్నాం...

### – పట్టించు కోండి మహా ప్రభో

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆబాక పంచాయతీ ప్రజలు తాగు నీరు కోసం కిలోమీటర్ల వెల్లి బిందె నీళ్ళు తెచ్చుకోవడం జరుగు తుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై అధికారులకు పలు మార్లు మెర పెట్టుకున్న ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి మేము ఎవరికి మొక్కాలి ఎవరికి చెప్పుకోవాలి అని ప్రశ్నస్తున్న ప్రజానీకం. ఇటు గ్రామంలో ఉన్న రాజకీయ నాయులుగాని అటు ప్రజా ప్రతి నిధులు పట్టించు కోలేదని వారు సోమవారం ఖాళీ బిందులతో నిరసన తెలిపారు. ఒక పక్క మొంథా తుఫాన్ ప్రభావంతో ఇల్లు వదిలి పోవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు పలు హెచ్చరికలు జారి చేస్తూనే ఉన్నారు. తినడానికి తిండికి ఉన్నా తాగడానికి గుక్కడు నీళ్ళ కోసం అల్లాడు తున్నామని ఆభాకగ్రామంలోని ప్రజలు తమ గోడును వినిపిస్తున్నారు. అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న సందంగా మమ్మలను తాగు నీటి కోసం పరుగులు తీస్తున్నామ న్నారు. దీంతో మా పెద్దలు చెప్పిన విషయాలు గుర్తుకొస్తున్నాయి. ఇక నైనా అధికారులు చొరవ తీసుకుని మాకు తాగునీరు ఇవ్వండి మహాప్రభో అని కోరుతున్నారు.





## మొంథా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** అరేబియా సముద్రంలో వాయుగుండం బలపడి ఏర్పడిన మిధిలి తుఫాన్ అక్టోబర్ 28 న తీరం దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారి చేసిన నేపద్యంలో ఈ యొక్క తుఫాన్ ప్రభావంతో సూళ్లూరుపేట నియోజక వర్గంలో భారీ నుంచి అధి భారీ వర్షాలు, ఈ దుర గాలులు వచ్చే అవకాశం ఉందని దీంతో నియోజిక వర్గం లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ సూచించారు. దీంతో అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందు బాటులో ఉంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలను గుర్తించి వారిని సురిక్షత స్థావరాలకు తరించారని కోరారు. తుఫాన్ కారణంగా మత్స్య కారులు చేపల వేటకు వెళ్లవద్దని కోరారు.

## మొంథా తుఫాన్‌పై ప్రత్యేకాధికారి సమీక్ష



**గూడూరు, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావంపై ప్రత్యేకాధికారి అరుణ్‌బాబు సమీక్షించారు. సోమవారం ఉదయం తహసిల్దార్ కార్యాలయంలో తీరప్రాంతంలోపరిస్థితులపై అధికారులు సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా తీరప్రాంత గ్రామాల్లో మందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తహసిల్దార్ శ్రీనివాసరావు ప్రత్యేకాధికారికి వివరించారు. ప్రజలకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని ప్రత్యేకాధికారి సూచించారు. అదే విదంగా తహసిల్దార్ అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. ఇరిగేషన్ అధికారులు, సాగు నీటి సంఘం అధ్యక్షులతో సాగు నీటి వనరులపై సమీక్షించిన తహసిల్దార్ విపత్కర పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపిడిఓ గోపీనాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి సుమన్, ఇరిగేషన్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : అల్లూరు అనిల్ రెడ్డి



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మొంథా "తుఫాను" హెచ్చరికలు నేపథ్యంలో 27,28,29 తేదీలలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలోరైతులు, మత్స్యకారులు, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు, నాయకులకు సమాచారం అందించాలన్నారు. ఇబ్బందికర పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు ప్రజలకి అందుబాటులో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.రెవిన్యూ,విద్యుత్, పోలీస్, అగ్ని మాపక సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు బారసాల కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, శ్రావ్య కుమారుడు, శివన్ ఎర్రంనాయుడు బారసాల వేడుకలలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, సహచర శాసన సభ్యులతో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.



## మొంథా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**కోట, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడి 'మొంథా' తుపానుగా మారి మంగళవారం ఉదయా నికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.ఈ నేపథ్యంలో కోట మండలంలోని వరద ముప్పు ప్రాంతాలు అయిన అల్లంపాడు, దైవాలదిబ్బ, చీకళ్లదిబ్బ గ్రామాలను కోట మండల తహసిల్దార్ జయ జయ రావు,ఎస్సై పవన్ కుమార్,ఎంపీడీవో దిలీప్‌కుమార్‌నాయక్ సోమవారం పర్యటించి మైక్ ద్వారా మొంథా తుఫాను హెచ్చరిక నేపథ్యంలో ప్రజ లందరూ అప్రమత్తంగా ఉండాలని,ఆహారం మందులు, నిత్యావసర సరుకులు వంటి వస్తువులు ముందుగానే తెచ్చుకొని మొంథా' తుఫాన్ ప్రభావం తగ్గేంతవరకు ఎవరు బయటకు రావద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ లను,ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 24 గంటలు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని మొంథా తుఫాన్ వలన ఎటువంటి ఇబ్బందులు ఏర్పడినా తమకు తెలియచేయాలని ప్రజలకు వారు తెలిపారు.

## వర్షాలకు కూలిన పక్కా ఇల్లు తప్పిన ప్రమాదం

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** గత రెండు రోజుల నుండి మండలంలో కురుస్తున్న వర్షాలకు ఏకసిరి పంచాయితీ పరి ధిలోని ఎన్ఎస్ఎస్ గిరిజన కాలనీలో పక్కా ఇల్లు స్లాబ్ కుప్పకూలింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.బాధితులు, గ్రామస్తుల కథనం మేరకు ఎన్ఎస్ఎస్ గిరిజన కాలనీకి చెందిన చెంబేటి సుధాకర్ భార్య పిల్లలతో పక్కా గృహంలో కాపురం ఉంటున్నారు. పక్కాగృహం పాతది కావడంతో వర్షాలకు స్లాబ్ పెచ్చులూడి బలహీనంగా తయారయింది. రెండు రోజుల నుండి మోస్తారు వర్షాలు కురుస్తుండడంతో నీరు చేరి స్లాబ్ మరింత బలహీనపడటంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్లు బాధితులు, స్థానికులు తెలిపారు. పక్కనే ఉన్న సుధాకర్ సోదరుడి ఇంట్లో కార్యక్రమం ఉండడంతో అందరూ అక్కడ ఉండడంతో ఒకసారిగా పెద్ద శబ్దంతో స్లాబ్ కుప్పకూలగా ప్రమాదం తప్పిందన్నారు. ఇంట్లోని బీరువా,టీవీ,ఫ్యాను ,వస్తువులు, గృహోపకరణాలన్నీ శ్లాబు కిందపడి నుజ్జునుజ్జయ్యాయని తెలిపారు.రెండు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోయారు.సంఘటనా స్థలాన్ని స్థానిక వీఆర్వో సునయన,పంచాయితీ కార్యదర్శి రమేష్ లు పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.కట్టుబట్టలతో మిగిలిన సుధాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.



## చిన్నరామాపురం, కొండ్రెడ్డి కండ్రిక గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

### ప్రజలకు రైతులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** గత వారం



రోజులుగా ఏనుగులు పంట పొలాలను నాశనం చేస్తున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం చిన్నరామాపురం, మూలపల్లి, కొండ్రెడ్డి కండ్రిగ గ్రామాల్లో



పర్యటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని పర్యటించి, బాధితులకు భరోసా కల్పించారు. గత వారం రోజులుగా ఏనుగుల దాడులతో భయభ్రాంతులకు గురవుతున్న రైతులకు, గ్రామ ప్రజలకు ఆయన ధైర్యం చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం చిన్నరామాపురం, భీమవరం, ఎల్లంపల్లి, కూచువారిపల్లి కొండ్రెడ్డి కండ్రిగ, మూలపల్లి గ్రామాల్లో గజరాజులు పంట పొలాలను నాశనం చేయడమే కాకుండా గ్రామాల్లోకి వస్తున్న విషయం విధితమే. ఈమె పద్యంలో గ్రామ ప్రజలు రైతులు తీవ్ర భయాందోళన చెందుతున్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం చంద్రగిరి శాసనసభ్యులు చిన్నరామాపురం మూలపల్లి కొండ్రెడ్డి కండ్రిగ గ్రామాల్లో పర్యటించారు. భయాందోళన భయభ్రాంతులకు చెందుతున్న రైతులకు గ్రామ ప్రజలకు ఆయన భరోసా కల్పించారు. ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో 4 రోజులు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. చెరువులు, కాలువలు, కుంటలు వద్దకు పిల్లలను పంపించకుండా తల్లితండ్రులు జాగ్రత్తలు వహించాలని చెప్పారు. పంట, ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని హార్టికల్చరల్, రెవెన్యూ అధికారులకు ఆదేశాలను శాసనసభ్యులు నాని ఆదేశించారు. మూలపల్లె చెరువు సమీపంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ ఈఓకు సూచనలు చేశారు. ముఖ్యంగా గ్రామస్తులు రాత్రి సమయాల్లో బయట తిరగవద్దని, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిస్తూ ఏనుగులను దారి మళ్లించే ప్రయత్నం చేయాలని ఫారెస్ట్ అధికారులను ఎమ్మెల్యే నాని కోరారు.

## ఆత్మకూరు చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్

### మొరవ కాలువను పటిష్ట పరచడానికి ప్రణాళికలు సిద్ధంచేయాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**గంగాధరనెల్లూరు, మేజర్‌న్యూస్:** మొరవ కాలువను పటిష్ట పరచడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా జీడి నెల్లూరు మండలంలో సుమారు 26 చెరువులు పూర్తిగా నిండాయి అందులో భాగంగా ఈరోజ మెంథా తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తదితరులు ఆత్మకూరు చెరువు మొరవను పరిశీలించారు, మొరవను పటిష్ట పరచి ఎంత నిధులు అవసరమో సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. సుమారు 20 లక్షల నుండి 25 లక్షల వరకు నిధులు అవసరమని ఇంజనీర్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ చెరువు ద్వారా సుమారు 300 ఎకారాల రైతులకు సాగునీరు అందుతుందని, ఎల్లాపల్లి చెరువు, వంక, నీవా కాలవ ఈ



చెరువు సమీపన ఉన్నాయని సంబంధిత అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు ఆనంద రెడ్డి, సుగుణాకర్ రావు, ఎమ్మార్వో, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలతో ప్రజా ఉద్యమం

### చెంబేడు, అర్ధమాల, పునబాక పంచాయతీలో రచ్చబండ

### ముఖ్యఅతిధులుగా పాల్గొన్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కోటి సంతకాల సేకరణతో ప్రజా ఉద్యమానికి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకర బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య ఆదేశాలు మేరకు మండలంలోని చెంబేడు, అర్ధమాల, పునబాక పంచాయతీలలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం, రచ్చబండ కార్యక్రమాన్ని వైసీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకరబ్యాంకు మాజీచైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన మోసపూరితంగాసాగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పంగనామాలు పెట్టారని ఆరోపించారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కేంద్రంతో పోరాడి 17 మెడికల్ కళాశాలను తీసుకువస్తే, వాటిని కుట్ర పూర్వకంగా ప్రవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు పన్నాగం పడుతున్నారని విమర్శించారు. పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసేందుకు తెగబడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి గతంలో విద్య వ్యవస్థలు అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ , నాడు నేడుతో పాఠశాల రూపురేఖలను మార్చారని కొనియాడారు. అనంతరం మూడు పంచాయతీల నందు కోటి సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైస్ ఎంపిపి బెల్లపు వెంకట రాఘవ రెడ్డి, పునబాక ఎంపిటిసి సభ్యులు కన్నలి కుమార్‌స్వామి, నాయకులు ఎల్లు మోహన్,సాగి జితేంద్ర, గంజి దయా కృష్ణా యాదవ్, బండి బాలు,అట్ల గోపాల్,అట్ల కృష్ణయ్య,అట్ల కిషోర్ గౌడ్, శ్రీపురం మునిరాజ, మించల మురళి, పసల రమణ, మల్లాం సురేష్, ఆనంద్, సగుటూరు నాగరాజు, సోషల్ మీడియా అధ్యక్షులు మురతోట్టి గణేష్ పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు ఘటనపై వారి మీడియాలో విషపు రాతలు

### వైసీపీ బతుకంతా ఫేక్ ప్రచారాలు, ఫేక్ బతుకులే

### శాప్ చైర్మన్ రవి నాయుడు ధ్వజం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** రెండు రోజుల క్రితం కర్నూలు జిల్లాలో విషాదకర ఘటన జరిగి బస్సు దగ్ధం అవడంతో 20 మంది వరకు అగ్నికి ఆహుతవడం బాధాకరమని, అయితే దీనిని కూడా వారి సాక్షి



మీడియాలో, పత్రికలో కొంపముంచిన బెల్టుషాపు మద్యం అని వైసిపి వారు ప్రచారం చేయడం సిగ్గుచేటని టిడిపి నేత, శాప్ చైర్మన్ రవి నాయుడు మండిపడ్డారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మరణించిన వారికి నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతమైన మాట్లాడుతూ వేకువజామున మూడున్నర గంటల సమయంలో ఇలాంటి ఘటన జరుగుతుందని ప్రయాణికులు ఎవరు ఊహించరని, జరిగిన ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ విచారం వ్యక్తం చేశారన్నారు. అయితే ఒక్క పార్టీ, ఒక్క పత్రిక మాత్రం శవాలపైన పేలాలు ఏరుకునే విధంగా, శవ రాజకీయాలు చేసి లబ్ధి పొందడానికి కుయుక్తులు పన్నారని ధ్వజమెత్తారు. మీకు చంద్రబాబుపై, పవన్ కళ్యాణ్‌పై, లోకేష్‌పై వ్యక్తి గతంగా కోపం ఉంటే తర్వాత చూసుకోవచ్చు. కానీ యాదృచ్ఛికంగా దురదృష్టవశాత్తు జరిగిన ఘటనపై కూడా శవరాజకీయాలు చేయడం నీచమన్నారు. గతంలో మీ ఐదేళ్ల పాలనలో ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయి. అప్పుడు తాము ప్రతిపక్షంలో ఉన్నా కూడా మీలా శవ రాజకీయాలు చేయలేదన్నారు. ఈ ప్రమాదఘటనకు కారణమైన శివశంకర్ డివైడర్‌కు ఢీకొని మరణించారని, తర్వాత వచ్చిన కావేరీ ట్రావెల్స్ బస్సును నడుపుతున్న డ్రైవర్ వర్షం కురుస్తుండడంతో ఆ బైకును చూడకుండా గుద్దుకుని ఆ బైకును 300 మీటర్ల వరకు లాక్కుని వెళ్లడం జరిగింది. అసలు శివశంకర్ అనే మృతి చెందిన వ్యక్తి బెల్టు షాపులో మద్యం తాగలేదని, వైన్ షాపులో రెండుసార్లు మద్యం సేవించడం జరిగిందన్నారు. అయితే వారి సొంత పత్రికలో బెల్టుషాపు మద్యమే కొంపముంచిందని విషపురాతలు రాయడం సిగ్గుచేటన్నారు. ఇదే విధంగా 2019లో ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి సీటు కోసం వాళ్ళ సొంత బాబాయిని వారే చంపేసి, వారి పత్రికలో చంద్రబాబు నాయుడు చేతిలో పెద్ద కత్తి పెట్టిన ఫోటో పెట్టినా రాశుల రక్తచరిత్ర అని ఫేక్ వార్త రాయడం, తరువాత తనకు తానే వేరే వ్యక్తి ద్వారా భుజంపై కత్తితో పొడిపించుకుని అది కూడా టిడిపి ప్రభుత్వంపై వేయడం, తిరుమల శ్రీవారి పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని దుష్ప్రచారం చేయడం, 2024 ఎన్నికలకు ముందు గులకరాయి డ్రామా ఆడటం, ఇలా ఎన్నో ఫేక్ ప్రచారాలు చేశారని మండిపడ్డారు. మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. సమావేశంలో తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, టిఎన్‌టియుసి తిరుపతిపార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్‌రాయల్, టిఎన్‌టియుసి నగర అధ్యక్షుడు తోట సందీప్, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

## సమర్థ2025-సృజనాత్మకత, సహకారం, సాంకేతికతకు వేదికగా మారింది

### ముగింపు సమావేశంలో ఏంయు ఉపకులపతి ఆచార్య నాగరాజ రామారావు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయిలో జరిగిన హాకథాన్ సమర్థ 2025, సృజనాత్మకత, సహకారం సాంకేతికకు వేదికగా మారిందని మోహన్‌బాబు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య నాగరాజ రామారావు పేర్కొన్నారు. సోమవారం విశ్వవిద్యాలయంలో జాతీయస్థాయిలో జరిగిన హాకథాన్ సమర్థ 2025,



ఘనంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల నుంచి దరఖాస్తులు అందగా, ఎంపికైన ఉత్తమ బృందాలు 8 రాష్ట్రాలను ప్రాతినిధ్యం వహించాయి. దేశం నలుమూలల నుంచి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ, సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు. మూడు రోజులు జరిగిన ఈ కార్యక్రమంలో బృందాలు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ ఆగ్మెంటెడ్ రియాలిటీ వర్చ్యువల్ రియాలిటీ, ప్రివెంటివ్ హెల్త్కేర్, గ్రీన్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ, యోగా వంటి విభిన్న అంశాలపై ఆవిష్కరణలను ప్రదర్శించాయి. అనంతరం శ్రీ సాయిరామ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తమిళనాడు, మధుబెన్, భానుభాయ్ పటేల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గుజరాత్, విశ్వకర్మ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతకు రూ. 1.5లక్షల బహుమతి, రూ. 1.25లక్షలు, రూ. 1లక్ష, ట్రోఫీలు సర్టిఫికెట్లతో సత్కరించారు. అదనంగా ప్రతిభ కనబరిచిన 4 బృందాలకు రూ. 15,000 ప్రోత్సాహక బహు మతులు అందజేశారు. ప్రోత్సాహక బహుమతి విజేతలు ఆర్‌వి కాలేజ్, బెంగళూరు నుండి సంకల్ప, శ్రీఈశ్వర్‌కాలేజ్ ఆఫ్, పింప్రిచించ్వడ్ కాలేజ్ఆఫ్ ఇంజనీరింగ్, మహారాష్ట్ర నుండి ఫామంబు, సిఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజ నీరింగ్ టెక్నాలజీ, హైదరాబాద్ నుండి కెప్టోనైట్ నిలిచారు.



ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి ఆన్‌లైన్‌లో పాల్గొనగా రిజిస్ట్రార్ డా.కె. సారధి ప్రత్యక్షంగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. 2025 నిజంగా స్మార్టర్ టుమారో కోసం ఇన్నోవేషన్‌కు ప్రతీకగా నిలిచింది.

# తీరంలో మొంథా వణుకు

(మొదటిపేజీ తరువాయి)



ప్రధాన బీచ్ల వద్ద ఎవ్వరిని లోపలికి పోనివ్వకుండా దుగ్గ రాజపట్నం మెరైన్ పోలీసులు కిలో మీటరు దూరంలోనే బార్గేట్లు ఏర్పాటు చేసి నిఘా కాస్తున్నారు. తహసీల్దార్ మహ్మద్ ఇగ్బాల్, ఎంపీడీఓ సాయిప్రసాద్, ఎస్సై నాగబాబు తన సిబ్బందితో తీర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అలాగే సముద్ర తీర ప్రాంతంలో సాగులో ఉన్న ఆక్వా రైతుల గుండెల్లో మొంథా తుఫాన్ దడపుట్టిస్తుంది. ఈ క్రమంలో రైతులు తమ చెరువులను ఖాళీ చేసే క్రమంలో తక్కువ కౌంటులోనే రొయ్యలను పట్టుకుని వచ్చిన వరకు సొమ్ము చేసుకుంటున్నారు. 2016లో వచ్చిన వార్దా తుఫాన్ సమయంలో ఆక్వా సాగు అతలాకుతలం అయ్యింది. ఆ సమయంలో ఒక్క వాకాడు మండలంలోనే దాదాపు 180 కోట్లు విలువ చేసే రొయ్యలు వరదలకు సముద్రానికి కొట్టుకుపోయాయి. గత నష్టాలను దృష్టిలో ఉంచుకుని దూసుకొస్తున్న మొంథా తుఫాన్కు రైతులు భయపడి హడావడిగా 289 ఎకరాల్లో ఆక్వా చెరువులను ఖాళీ చేశారు.

# నారావారిపల్లి పరిసర ప్రాంతాల్లో తిష్ట వేసిన గజరాజులు

(మొదటిపేజీ తరువాయి)

గత వారం రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అదే క్రమంలో వర్షాలతో పాటు రాత్రిపూట గజరాజులు ఈ ప్రాంతంలో సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఆదివారం తెల్లవారుజామున చిన్నరామాపురం గ్రామం లోకి విచ్చేసిన ఏనుగుల గుంపు... అదే రాత్రి 12 గంటల ప్రాంతంలో చిన్న రామాపురం సమీపంలో ఉన్న భీమవరం కొండ్రెడ్డి కండ్రిగ గ్రామాల్లో సంచరించాయి. భీమవరం కొండ్రెడ్డికండ్రిగ గ్రామాల్లో ఏనుగుల గుంపు తిష్ట వేశాయి. అర్ధరాత్రి పంటపొలాలపై పడి అరటి, వరి పంటలు, టేకు చెట్లు, పెన్సింగ్ కూసాలు ధ్వంసం చేసాయి. ఆంజనేయస్వామి ఆలయం వెనుక ఇనుప గేటును తొక్కుకుంటూ గజరాజులు వెళ్లడంతో గేటు విరిగిపోయింది. గత వారం రోజులుగా పరిసర ప్రాంతాల్లో ఏనుగులు సంచరిస్తున్నాయి. ఎప్పుడు, ఎటువైపు నుంచి ఏ సమయంలో దాడి చేస్తాయోనని గ్రామస్తులు ఆందోళన చెందు తున్నారు. ఏనుగుల దాడి నుంచి తమను రక్షించాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.



# మొంథా తుఫాన్ పట్ల నిర్లక్ష్యం వద్దు... అప్రమత్తంగా ఉండాలి

**పునరావాస కేంద్రాల్లో వసతులు సక్రమంగా ఉండాలి**
**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** మొంథా' తుఫాన్ పట్ల నిర్లక్ష్యం





వహించకుండా ప్రజలు, అధికారులు, సిబ్బంది మరో మూడు రోజులు పాటు అప్రమత్తం గా ఉండాలని జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. నగరంలో ఎటువంటి ఇబ్బంది కలిగినా తిరుపతి నగరపాలక సంస్థ హెల్ప్ లైన్ నెంబర్లు. 0877-2256766, 9000822909 ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. సోమవారం ఉదయం లోతట్టు ప్రాంతాలైన గొల్లవానిగుంట, కొరమేనుగుంట, పూలవాణిగుంట, తదితర ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలతో మాట్లాడి, రాబోయే మూడు రోజులు వర్షాలు ఎక్కువగా వస్తాయని కమిషనర్ ప్రజలకు తెలిపారు. వర్షాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసామని తెలిపారు. శిధిలావస్థకు చేరుకున్న ఇండ్లలోను, కూలిపోయే చెట్ల కింద ఉండొద్దని, విద్యుత్ స్తంబాల చెంతకు వెళ్లొద్దని సూచించారు. ప్రజలందరూ వీలైనంత వరకు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని తెలిపారు. నీరు నిలిచే ప్రాంతాలకు, అండర్ బ్రిడ్జిలు వద్దకు వెళ్ళవద్దని తెలిపారు. పడిపోయే చెట్లు, కూలిపోయే భవనాలు ఉంటే నగరపాలక సంస్థ హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో నీరు, ఆహారం, వసతి ఏర్పాట్లు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది అందించే సూచనలు, సలహాలు పాటించి సురక్షితంగా ఉండాలని తెలిపారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డిఈలు రమణ, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి ఉన్నారు.

# మొంథా'తుఫాన్ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**తుఫాన్ ప్రత్యేక అధికారి అరుణ బాబు**

**నాయుడుపేట, మేజర్న్యూస్:** మొంథా'తుఫాన్ పట్ల నిర్లక్ష్యం వహించకుండా అధికారులు, సిబ్బంది మరో మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ ప్రత్యేక అధికారి అరుణ బాబు సూచించారు. సూళ్లూరు పేట నియోజకవర్గంలో ఎటువంటి ఇబ్బంది కలిగి నా తహసిల్దార్ కార్యాల యాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ల



ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. సోమవారం నాయుడుపేట తహసిల్దార్ కార్యాలయంలో సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, నాయుడుపేట తహసిల్దార్ ఎం రాజేంద్ర, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా,సీఐ బాబితోపాటు రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 3 రోజులు వర్షాలు ఎక్కువగా వస్తాయని తెలిపారు. వర్షాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. శిధిలావస్థకు చేరుకున్న ఇండ్లలోను, కూలిపోయే చెట్ల కింద ఉండొద్దని, విద్యుత్ స్తంబాల చెంతకు వెళ్లొద్దని ప్రజలకు సూచించారు.ప్రజలందరూ వీలైనంత వరకు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని తెలిపారు. నీరు నిలిచే ప్రాంతాలకు, అండర్ బ్రిడ్జిలు వద్దకు వెళ్ళవద్దని తెలిపారు. పడిపోయే చెట్లు, కూలిపోయే భవనాలు ఉంటే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో నీరు, ఆహారం, వసతి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధికారులు,సిబ్బంది అందించే సూచనలు, సలహాలు పాటించి సురక్షితంగా ఉండాలని తెలిపారు.

# తుఫాను పట్ల ఎలాంటి భయాందోళన అవసరం లేదు: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** మొంథా తుఫాను వల్ల జిల్లాల్లో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ వాటిల్లే అవకాశం లేకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన సహాయక చర్యలు అందించేందుకు అప్రమత్తంగా ఉందని. తుఫాను పట్ల భయభ్రాంతులను చేసే పుకార్లను నమ్మకుండా.. ప్రశాంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సోమవారం ఒక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలకు సూచించారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో "మొంథా"తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లాకు కూడా ఉండడంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రాష్ట్ర వాతావరణ విపత్తుల నియంత్రణ శాఖ రెడ్ అలెర్ట్ను ప్రకటించిందన్నారు. ప్రధానంగా పలు సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే పుకార్ల ను నమ్మవద్దు, ప్రశాంతంగా ఉండండి, భయాందోళన అవసరం లేదు. అత్యవసర కమ్యూని కేషన్ కోసం మీ మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసుకుంటూ ఉండండి, వాతా వరణ హెచ్చరికలు కోసం సమస్యలను గమనిస్తూ ఉండండి. ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి, అన్ని ఎలక్ట్రికల్ ఉపకరణాలు గ్యాస్ కనెక్షలను తీసివేయండి. మీ ఇల్లు సురక్షితం కాకపోతే, తుపాను ప్రారంభంకాకముందే సురక్షితమైన ఆశ్రయం/షెల్టర్కు చేరుకోండి. మత్స్యకారులు సముద్రం లోకి వేటకు వెళ్ళకండి. అత్యవసర సహాయ సమాచారం నిమిత్తం తిరుపతి కంట్రోల్ రూమ్ 0877-2236007, ఆర్డీఓకార్యాలయం, తిరుపతి 7032157040, ఆర్డీఓ కార్యాలయం, శ్రీకాళహస్తి 8555003504, ఆర్డీఓ కార్యాలయం, గూడూరు 08624-252807, 8500008279, ఆర్డీఓ కార్యాలయం, సూళ్ళూరుపేట 08623295345, అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నెంబర్లు : 112, 1070, 1800 425 0101లకు కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ పైప్రకటనలో తెలిపారు.

# అయోడైజ్డ్ ఉప్పుతో వ్యాధులు నివారణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** అవగాహనతో అయోడైజ్డ్ ఉప్పు ను వినియోగించి అయోడిన్ లోపం వల్ల కలిగే వ్యాధులను నివారిం చాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు మద్దిలేటి, జగదీష్ తెలిపారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం, ఏపీ ఆహార భద్రత నియంత్రణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వం సైనిక్ కోచింగ్ సెంటర్లో సోమవారం ప్రపంచ అయోడిన్ లోప నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించి నగర ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఫుడ్సేఫ్టీ అధికారులు మద్దిలేటి, జగదీష్, వినియోగదారుల సంఘం అధ్యక్షులు రాజారెడ్డి పాల్గొని ఆరోగ్యానికి హానికరమైన రసాయనాలను గుర్తించే గోడపత్రికను ఆవిష్కరించారు. మద్దిలేటి మాట్లాడుతూ ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో పోషక ఆహారాలతో పాటు 150 మైక్రో గ్రాముల అయోడిన్ అవసరమన్నారు. అయోడిన్ లోపం వల్ల మానసిక, శారీరకఎదుగుదల తగ్గిపోవడం, చెవుడు, మూగ, అందత్వం, థైరాయిడ్ వంటి వ్యాధులు సంభవిస్తాయ న్నారు. సహజ కూరగాయల ద్వారా లభించే అయోడిన్, అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల తగ్గిపోతుందన్నారు. రాళ్ల ఉప్పును కేంద్ర ప్రభుత్వం నిషేధించి అయోడైజ్డ్ ఉప్పు వినియోగాన్ని తప్పనిసరి చేసిం దన్నారు. అవగాహనతో అయోడైజ్డ్ ఉప్పును మాత్రమే వాడి, అయో డిన్ లోపం వల్ల కలిగే వ్యాధులను నివారించాలన్నారు. విశ్వం విద్యా సంస్థల అధినేత డా.ఎన్.విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అయోడిన్ లోపం కారణంగా సుమారు 30 శాతం మంది థైరాయిడ్ వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. నేటి యువత తీసుకుంటున్న జంక్ ఫుడ్, పిజ్జా, బర్గర్, నూడిల్స్, బిర్యానీ, చికెన్ వంటకాలలో




రంగు, రుచి, నిల్వ కోసం వాడే రసాయనాల వల్ల జీర్ణ సంబంధ వ్యాధులు, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు వస్తున్నాయని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రగతి ట్రస్ట్ డైరెక్టర్ గాంధీ, దేవేంద్ర, సుమన్, వినియోగదారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇటీవల కురుస్తున్న వర్షాలకు చిత్తూరు నియోజకవర్గంలో పలు లోతట్టు ప్రాంతాలను ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, తెదేపా నాయకులు పరిశీలించారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశాల మేరకు.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వేగంగా సహాయక చర్యలు చేపట్టారు. చిత్తూరు నగరపాలక సంస్థ 1వ వార్డు పరిధిలో కొత్తూరు చెరువు పూర్తిగా నిండి.. పక్కనున్న వీధులు, నివాసాల్లోకి నీరు రావడంతో తెదేపా నాయకులు.. అధికారులను సమన్వయం చేసుకొని మొరవ కాలువను శుభ్రం చేయించారు. జేసీబీతో కాలువలో అడ్డంకులు తొలగించి ఇళ్ల వద్ద మీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో పీఏ కుమార స్వామి యాదవ్, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, కార్పొరేటర్లు శశి, నవీన్, స్థానిక నాయకులు ప్రతిభ, నాగరాజు, వెంకటేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే థామస్ పర్యటన

**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** మండలంలో నేడు గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ పర్యటించనున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ముక్కల్తూరు హరిజనవాడ లో ఇల్లు కోల్పోయిన రాజేశ్వరి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించనున్నారు అదేవిధంగా మిట్ట హరిజనవాడలో వర్ష ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించనున్నారు తరువాత నియోజకవర్గంలో ఎస్ఆర్ పురం మండలంలో పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గం తెలిపారు.

## నూతన ఎస్సైకి సన్మానం



**గంగాధర్ నెల్లూరు, మేజర్‌న్యూస్:** పాలసముద్రం నూతన ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రెడ్డిని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుణ్ నాదన్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ రాజు సాంబశివ బాలాజీ నాయుడు నవీన్ చౌదరి చంగమండడి జాన్ విల్సన్ భాగ్యరాజ్ మోహన్ రాజ్ రమేష్ కుమార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతకు గ్రామ సర్పంచ్ ముందడుగు సమయోచిత చర్యలు



**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని జొన్న గురుకుల పంచాయతీ పరిధిలోని జొన్న గురుకుల గ్రామ ప్రాథమిక పాఠశాల, ఎదురుగా నిరుపయోగంగా శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం కారణంగా విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.బారివర్షాల కారణంగా భవనం మరింత దెబ్బతినే ప్రమాదం ఉండటంతో గ్రామ సర్పంచ్ సరితా రాజశేఖర్ సెక్రటరీలిరామరాజుప్రధానోపాధ్యాయిని వరలక్ష్మి అలాగే మండల విద్యా శాఖ అధికారిణి హేమలత వెంటనే స్పందించారు. జేసీబీ సహాయంతో పాడైన భవనాన్ని చదును చేసి, విద్యార్థుల భద్రత కోసం అవసరమైన చర్యలు చేపట్టారు. అధికారుల సత్వర స్పందనతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం గ్రామ పెద్దల ఈ చొరవ ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

## ప్రతి రైతుకు సరిపడా యూరియా అందిస్తాం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలో వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియాను ప్రభుత్వం అందజేస్తుందని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి వట్టికుండల శేఖర్ నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని కలవకూరు రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియా అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ నాయుడు మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలతో పాటు సొసైటీ గోడౌన్ లలో యూరియా అందుబాటులో ఉంచుతామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కలపాటి సురేష్ తదితరులు ఉన్నారు.

## బాధితురాలికి అండగా చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక పరిధిలో 28వ వార్డు వినాయకపురంలో వృద్ధురాలు ఆండాలు నివాసం ఉంటున్న పూరి గుడిసె గోడ కూలిపోయింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోడ పూర్తిగా తడిసిపోవడంతో ఆదివారం రాత్రి పడిపోయింది. ఇంటిలోని వస్తువులు పాడైయ్యాయి. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశాల మేరకు.. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, స్థానిక తెదేపా నాయకులు వృద్ధురాలు నివాసాన్ని పరిశీలించారు. ఇల్లు కూలిపోవడంపై ప్రభుత్వానికి నివేదిస్తామని, ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. తక్షణ సాయంగా ఒక బస్తా బియ్యం, నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు తెదేపా అధ్యక్షుడు నిరంజన్ బాబు, నాయకులు దయాలు, రామ, శక్తి కుమార్, బూత్ కన్వీనర్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## మొంథా తుఫాన్‌పై అధికారలుతో ఎమ్మెల్యే సమీక్ష

**గూడూరు మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందున నియోజకవర్గం ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళేందుకు, అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎంఎల్ఏ పాశిం సునీల్‌కుమార్ కోరారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అధికారులు పార్టీ నాయకులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావానికి గురైయ్యే అన్ని చోట్ల అధికారులు మందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకాధికారిగా వచ్చిన అరుణ్‌బాబును ఘనంగా సన్మానించారు. అదే విధంగా గూడూరు ప్రజల కల నియోజకవర్గన్ని నెల్లూరు జిల్లాలో కలిపే ప్రతిపాధనలను ప్రభుత్వంకు పంపాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు అందాయని, ఆ ప్రతిపాదనలు కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం పంపారని, వీలైనంత త్వరగా గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతారని తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా క్యాంప్ కార్యాలయం నందు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు తెలిపి సమస్యలను పరుష్కరించాలన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**ఓజిలి, మేజర్ న్యూస్:** తుఫాను" హెచ్చరికలు నేపథ్యంలో 27,28,29 తేదీలలో విస్తారం గా కురుస్తున్న వర్షాల పట్ల ఓజిలి మండల ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు విజ్ఞప్తి చేశారు. విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు, అన్నదాతలు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యావసర పరిస్థితుల్లో అధికారులకు, నాయకులకు సమాచారం అందించాలన్నారు.లి లిఇబ్బందికర పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు ప్రజలకి అందుబాటులో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సూళ్లూరుపేట మండలంలో ఉన్న అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని తహసిల్దార్ పెల్లూరు గో ఫినాథ్ రెడ్డి సూచించారు. సోమవారం సూళ్లూరు పట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమిక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చిరికలు భయంకరంగా ఉన్నాయని, దీంతో 3 రోజులు పాటు భారీ వర్షాలు, బలమైన ఈ దుర గాలు వీచే అవకాశాలు ఉండంతో గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో పని చేసే ఉద్యోగస్తులు ఆయా గ్రామాల్లోనే ఉంటూ వప్పటికపుడు సమాచారం అందిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను ఎతైన ప్రదేశంలో ఉన్న తుఫాన్ భావనాలకు చేర్చి వారికి సహకరించాలని కోరారు. ఎక్కడ ప్రాణ నష్టం లేకుండ చూసుకునే భాధ్యత మన అందరిపైనా ఉందన్నారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి మురళి క్రిష్ణా, సూళ్లూరుపేట సబ్ ఇన్స్ పెక్టర్ బ్రహ్మానాయుడు, కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

## వైసిపి మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా సురేంద్ర రెడ్డి



**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ నియామకల్లో భాగంగా మాజీ జెడ్పిటిసి కృష్ణారెడ్డి తనయుడు సురేంద్ర రెడ్డిని గంగాధర నెల్లూరు మండల వైసిపి వాణిజ్య విభాగ అధ్యక్షుడిగా నియమిస్తూ తాడేపల్లి వైసిపి పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో జగన్మోహన్ రెడ్డి ఈ పదవి అప్పగించినందుకు నా ప్రాణం ఉన్నంతవరకు వైసీపీ కోసం సాయి శక్తుల కష్టపడతానన్నారు. ఈ పదవి రావడానికి కారణమైన జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డికి రివిజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మిథున్ రెడ్డి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి నియోజకవర్గ ఇన్చార్జ్ కృపాలక్ష్మికి రుణపడి ఉంటానని ఆయన అన్నారు.

## గ్రేటర్ తిరుపతి మాకు వద్దు.... మండలమే మాకు ముద్దు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలో 10 గ్రామపంచాయతీలను గేటా తిరుపతిలో విలీనం చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని



చంద్రగిరి మండల పరిషత్ అధ్యక్షులు హేమేంద్రకుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ హేమంత్ కుమార్ రెడ్డి పలువులు ఎంపీటీసీలు సమావేశమై గ్రేటర్ తిరుపతి విలీనంపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చంద్రగిరి మండలంలో అభివృద్ధి బాగా జరుగుతుందని అభివృద్ధి పేరుతో గ్రేటర్ తిరుపతిలో 10 గ్రామపంచాయతీలను విలీనం చేయాలని ప్రభుత్వం చెప్పారు. ఈ మేరకు తాము జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మాధవరెడ్డి, అశ్విని, చంద్ర మౌళి రెడ్డి, బోసు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి

**– కమిషనర్ నరసింహ ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను ప్రభావంతో ఆకస్మిక, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. వర్షాలపై సోమవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా హెచ్వోడీలు, వార్డు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. తుఫాను ప్రభావంతో సోమవారం రాత్రి, మంగళవారం ఆకస్మిక వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే చెరువులు నీటితో నిండి, వాగులు ప్రవహిస్తున్న దృష్ట్యా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా నీవా నది పరివాహక ప్రాంతాల వార్డుల్లో నిర్దేశించిన అధికారులు, కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం, జేసీబీలు, ఇతర పనిముట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విపత్తుల సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** బోధన, పరిశోధనలో నైపుణ్యం పెంపు కోసం అధ్యాపకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎంతో అవసరమని కృష్ణ తేజ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి తెలిపారు. రేణిగుంటరోడ్డు లోని చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఏఐ, కాన్సెప్ట్, టూల్స్, ఎమర్జింగ్ అప్లికేషన్, అంశాలపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కృష్ణ తేజ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి, డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ పటేల్ ఆన్లైన్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కర్ పటేల్ మాట్లాడుతూ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు వివిధ విభాగాల్లో బోధన, పరిశోధన నాణ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఆరు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం ఏఐసిటిఈ–ఏటిఏఎల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు, ఇందులో ఉపాధ్యాయులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో తాజా పరిజ్ఞానం, ప్రాక్టికల్ నైపుణ్యాలను అందజేయడమే లక్ష్యమని తెలిపారు. నేడు ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతుందని, సాంకేతికంగా విద్యా పరిశ్రమ పరిశోధన వంటి రంగాలన్నిటిలోను మార్పులు వస్తాయన్నారు. కొత్త ఆవిష్కరణలకు సామర్థ్యానికి దారితీస్తోందని ప్రోగ్రాం కోఆర్డినేటర్లు డా.డి. శోభారాణి, డా.కె.శేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కుమార్ 480 మంది అధ్యాపకులు ఈఎఫ్‌డీపీలో పాల్గొంటున్నారని, అందులో 220 మంది ఆన్‌లైన్ ద్వారా, 260 మంది ఆఫ్‌లైన్ ద్వారా హాజరవుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో చదరవాడ ట్రస్టీ సభ్యులు వరుణ్ సాయి, సాహితి, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## కొటాల బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చంద్రగిరి మండలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నాని నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిచే అవకాశం ఉన్నందున, చంద్రగిరి మండలంలోని కొట్టాల బ్రిడ్జిని ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 24 గంటల్లో భారీ వర్షాల నేపథ్యంలో వరద తీవ్రత పెరిగే అవకాశం ఉందాన్ని ఎమ్మెల్యే తెలిపారు. దానిలో భాగంగా ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని కూటమి ప్రభుత్వం నాయకులకు, కార్యకర్తలకు తెలిపారు.



## కలెక్టర్ ఆదేశాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను తప్పకుండా పాటించాలని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారంతో పాటు బుధవారం వరకు కలెక్టర్ అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించడం జరిగిందని ఆదేశాలను పాటించని విద్యా సంస్థలపై కఠిన చర్యలతో పాటు పెద్ద ఎత్తున జరిమానాలను విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సోమవారం కొన్ని పాఠశాలలు తరగుతులు నిర్వహించినట్లు తమ దృష్టికి వచ్చిందని యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## ఓంప్రకాష్ మృతికి నివాళి



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** సీనియర్ జర్నలిస్ట్ ఓంప్రకాష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డిలు సోమవారం తిరుపతి ఎన్జీవోకాలనీలోని ఓంప్రకాష్ నివాసానికి వెళ్లి ఆయన మృతికి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నివాళుర్పించిన వారిలో పార్టీ నగర అధ్యక్షులు ముల్లం రవిచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి భీరేంద్ర వర్మ, కార్పొరేటర్ లడ్డూ భాస్కర్, కోటి ఉన్నారు.

## శివాలయాలలో కార్తీక సోమవారం పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న శివాలయాలలో కార్తీక సోమవారం పూజలు వైభవంగా నిర్మించారు. ఉదయం ఆలయాలలో మహిళలు భక్తిశ్రద్ధలతో దీపారాధన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శివాలయాల్లో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

## టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనికి కలిసిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** టీమిండియా మాజీ క్రికెట్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనిని ఢిల్లీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి మహిమలను వివరించి శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకోవాలని ఆహ్వానించడం జరిగింది.

## తుఫాన్ ముప్పు ప్రదేశాల ప్రజలకు అప్రమత్తం

**నగరి, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రానున్న మొంథా తుఫాన్ వలన నగరి పరిశర ప్రాంతలలో భారీ వర్షం కురిసే అవకాశం వున్నందున, మునిసిపల్ కమీషనర్ కె.వి. క్రిష్ణా రెడ్డి , తహసిల్దార్ రవి కుమార్ పురపాలక సంఘ పరిదిలో తుఫాను వర్షం ముప్పు వుండు ప్రదేశాలైన చింతలపట్టెడ దళితవాడ, లింగేష్ గుంట, నగరిపేటలో నివశించు ప్రజలను అప్రమత్తం చేసి వర్షం ఏక్కువ వున్న ఏడల తత్కాలిక నివాస ప్రాంతంగా తమ ప్రక్కన వుండే పాఠశాలకు వెల్లవలసినదిగా సూచించడమైనది. తుఫాను ద్రుష్ట్యా పురపాలక సంఘ పరిదిలోని 17 సచివాలయలు యందు ప్రత్యేక సహాయక కేంద్రం ను ఏర్పాటు చేయడం జరిగినది. ప్రజలు తమ పిర్యాదులకు పురపాలక సంఘం నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబరు: 9949563111, 7330299301, 9884288313 నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, మునిసిపల్ కమీషనర్ కె.వి.క్రిష్ణా రెడ్డి తెలిపారు.



## ట్రాక్టర్ నుంచి కిందపడి వ్యక్తి మృతి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ నుంచి కిందపడి మృతి చెందిన సంఘటన మండలం బాలుపల్లి వద్ద ఆదివారం రాత్రి జరిగింది. వెదురుకుప్పం మండలం చింతల గుంట గ్రామానికి చెందిన వెంకటరామయ్య (57) ఆదివారం రాత్రి బాలుపల్లి నుండి ట్రాక్టర్ లో తమ స్వగృహానికి వెళ్లడానికి ట్రాక్టర్ డ్రైవర్ దినకర్ పక్కన కూర్చున్నాడు. బాలుపల్లి నుండి చింతలకుంటకు వెళుతుండగా బాలుపల్లి సమీపంలో రోడ్డు సరిగా లేకపోవడంతో కుదుపులకు గురి అయింది. ట్రాక్టర్ కుదుపులకు వెంకటరామయ్య అదుపుతప్పి కింద పడిపోయారు. ట్రాక్టర్ చక్రం వెంకటరామయ్య పై ఎక్కడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. జరిగిన విషయంపై వెంకటరామయ్య కుమారుడు కుమార్ వెదురుకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.



## సూర్య కథనానికి స్పందన వరి పంటలను సందర్శించిన వ్యవసాయ అధికారులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** అకాల వర్షాలతో ఆవిరైన రైతు ఆశలు....బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల మొర.... అనే శీర్షికను ఈ నెల 25న శనివారం సూర్య పత్రికలో ప్రచురించడం జరిగింది. మండలంలో సాగుతున్న వరి పంట అకాల వర్షం వల్ల తీవ్రంగా దెబ్బతిని నష్టపోయామన్న రైతు మొరను సూర్య పత్రికలో రైతుల ఆశలు ఆవిరైనాయని అని వచ్చిన వార్తపై స్పందించి సోమవారం మండల వ్యవసాయ అధికారి సుహార్ లత, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి, శాస్త్రవేత్తలు, జిల్లా ఏరువాక కేంద్రం చిత్తూరు, (డాట్ సెంటర్), కోఆర్డినేటర్ ఏ రామకృష్ణారావు, ఎన్. వి.సరళ, బి.వజంత, పి.నాగమణి, హారతి, రైతు సేవ కేంద్రాలు వీఐఏలు సంయుక్తంగా కలిసి పెనుమూరు మండలం లోని చింతపెంట, చర్వగనిపల్లె, తాటి మకులపల్లె, కె.సి.పల్లె, కలిగిరి గ్రామాల లో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించడం జరిగింది. ప్రస్తుతం పెనుమూరు మండలంలో వరి పొలం కోతకు సిద్ధంగా ఉన్న 10 గ్రామాలలో 70 ఎకరాలలో వరి పైరు ఇటీవల కురిసిన వర్షాలకు పడిపోయి పంట దెబ్బతినిందని గమనించడం జరిగినది. అలాగే మండలంలో చింతపెంట, చర్వగనిపల్లె, తాటిమకుల పల్లె, కె.సి.పల్లె, కలిగిరి గ్రామాలలో అధిక వర్షాల వల్ల వరి కంకులు కింద పడిపోయి మొలకలు రావడం గమనించడం జరిగినది. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పంట సర్వేల రికార్డులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



## యువజనోత్సవాల్లో ఎస్‌జిఎస్ విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లా స్థాయిలో ఇటీవల సెట్విన్ నిర్వహించిన యువజనోత్సవాలలో భాగంగా జానపద నృత్యం ఎసీఎస్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని రికార్డు సృష్టించారు. ఈ మేరకు సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సత్యనారాయణ మాట్లాడుతూ టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున ఎస్జీఎస్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థు యువజనోత్సవంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం కళాశాలలకు గర్వకారణమని కొనియాడారు. కళాశాలలో అకడమిక్ విద్యతో పాటు సాంస్కృత కార్యక్రమాలు, స్పోర్ట్స్ వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ద చూపి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన అధ్యాపకులతో కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ కన్వీనర్ డాక్టర్ ఏ కొండలరావు, డాక్టర్ వినోధ్, డాక్టర్ కోటీశ్వరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.



## విస్తృతంగా తెదేపా పంచాయతీ సమన్వయ కమిటీ సమావేశాలు

**- ఎక్కడికక్కడ వచ్చే సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం**


**-ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో విస్త్రుతంగా తెదేపా పంచాయతీ సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఏక కాలంలో చందం, దాశేగానూరు, కంగుంది, మోట్లచేను, చదుమూరు , మల్లానూరు, చెక్కునత్తం, పైపాళ్యం పంచాయతీలలో నిర్వహించారు.ఇందులో భాగంగా కంగుంది క్లష్టర్ లో జరిగిన సమావేశాలకు,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. క్లష్టర్ లో జరిగిన సమావేశాలను కడా సభ్యులు రామచంద్ర, వెండుగంపల్లి క్లష్టర్ లో జరిగిన సమావేశాలను మండల పార్టి అధ్యక్షులు రాజ్ గోపాల్ లు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్ లు మాట్లాడుతూ... ప్రతినెల అన్ని పంచాయతీలలో గ్రామ సమన్వయ కమిటి సమావేశాలు తప్పనిసరి జరగాలని, నాయకులు, ప్రజలకు అందుబాటులో వుండాలని, ఎక్కడికక్కడ వచ్చే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా పార్టీ అధినాయకత్వం దృష్టి కి తీసుకురావాలని, కార్యకర్తలు, నాయకులు సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో హైదర్ వలి, శ్రీనివాసులు,మురళి,ప్రకాష్ , మహేంద్ర,వెడీ, గాయత్రి, రాధాకృష్ణ, వెంకటాచలం, ప్రకాష్,విభుషన్, మోహన్, దామోదర్ , తిరుపతి, కనకరాజు, మణి,వల్లియప్ప, బూత్, యూనిట్, క్లష్టరఇన్చార్జిలు, పంచాయతీ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో సిఐ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని ఐదుగురుని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 2500రూపాయలుస్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు.




## ప్రభుత్వ బోధన ఆసుపత్రికి ద్వితీయ మార్గం ఏర్పాటుకు చర్యలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రస్తుతం ఉన్న మార్గంతో పాటు, మరో దారి ఏర్పాటుపై అధికారులు పరిశీలన చేపట్టారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశాల మేరకు.. అపోలో యాజమాన్యం, కమిటీ సభ్యులు, నగరపాలక అధికారులు సంయుక్తంగా సోమవారం మధ్యాహ్నం రెండవ దారి ఏర్పాటుపై పరిశీలన చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడానికి గతంలో రెండు దారులు ఉండగా.. కాలక్రమంలో ఒక దారి అన్యాక్రాంతం అయింది. ప్రస్తుతం చర్చి వీధి మీదుగా ఒకే దారి ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితుల్లో గంగనపల్లి చింతమాను సర్కిల్ నుంచి ఆసుపత్రికి రెండవ దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్, అపోలో ఆస్పత్రి సీఓఓ నరేష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, పీఏ కుమార స్వామి యాదవ్, ఆసుపత్రి అధికారులు, సభ్యులు జి.సురేష్, అరుణ, నగర తెదేపా అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, కార్పొరేటర్ శశి, వరదరాజులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అపోలో కళాశాలలో ఆంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహణపై చర్చించారు.

## సోమనాథ్ దాస్‌కు సంస్కృత భాషా అనువాద అవార్డు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో పరిశోధన ప్రచురణ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.సోమనాథ్ దాస్ కు సంస్కృత భాషా అనువాద 2024–అవార్డు లభించింది. ఈ మేరకు సోమవారం న్యూఢిల్లీలోని కేంద్ర సాహిత్య అకాడమీ తరపున కోల్‌కతాలోని నేషనల్ లైబ్రరీలోని శ్యామప్రసాద్ ముఖర్జీ ఆడిటోరియంలో "సంస్కృత భాషా అనువాద అవార్డుతో పాటు 50 వేలు నగదు బహుమతి మెమెంటో అందుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ నుండి ఈ సుప్రసిద్ధ సంస్కృతభాషా అనువాద అవార్డును అందుకున్నందుకు డా.దాస్ ను సంస్కృతవర్సిటీ వైస్–ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, విశ్వవిద్యాలయం అధికారులు అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

# వైభవోపేతం... కార్తీక దీపోత్సవం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తీశ్వ రాలయం ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న నారద పుష్కరిణిలో సాయంత్రం దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పుష్కరిణిలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని ఉంచి ఆలయ వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ బాపిరెడ్డి దంపతులు ముందుగా కార్తీకదీపం వెలిగించి పూజలు జరిపారు. అనంతరం మహిళా భక్తులు పెద్ద ఎత్తున నారద పుష్కరిణిలో కార్తీకదీపాలు వెలిగించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి దంపతులు, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, అనుబంధ ఆలయాల ఇంచార్జి లక్ష్మయ్య, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రమాదపు అంచుల్లో బంగ్లా చెరువు... ఎమ్మెల్యే చూపుతో మరమ్మత్తులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం పంచాయతీ సమీపంలో ఉన్న బంగ్లా చెరువు (కోట చెరువుకు) ఒక్కరోజు ముందు సోషల్ మీడియాలో ఈ విషయంగా తెలియపరిచారు దీనిని గుర్తించిన మన గౌరవనీయులు గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముందు చూపుతో బంగ్లా చెరువు (కోట చెరువు) నీటిపారుదుల అధికారులకి తెలియపరిచి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. పద్మ సరస్సు నీళ్లు కోట చెరువులోకి రావడంతో, ఏ క్షణం చెరువు తెగిపోతుందో తెలియని ఆందోళకరమైన పరిస్థితుల్లో ఉన్నందున. ఒకవైపు వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తూ ఉండడంతో, ప్రమాదం ఏ వైపు నుండి వస్తుందో తెలియడం లేదు కావున ముందు చూపుతో మన గౌరవనీయులు ఎమ్మెల్యే థామస్ ఆదేశాల మేరకు నీటిపారు దుల అధికారులు వారు బంగ్లాచెరువు మరొవ దగ్గర మరమ్మత్తులు చేప డుతున్నారు. కార్వేటి నగరం ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞ తలు తెలుపుకుంటు న్నారు.



# ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపునకు ఎన్‌పి సావిత్రమ్మ కళాశాల విద్యార్థి ఎంపిక

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపుకు ఎన్ పి సావిత్రమ్మ కళాశాల విద్యార్థి ఇందుశ్రీ ఎంపికయ్యారు. చిత్తూరు నగరంలోని ఎన్‌పి సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల లో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ తృతీయ సంవత్సరం చదువు తున్న కె ఇందుశ్రీ అనే విద్యార్థిని 2025వ సంవత్సరంలో అక్టోబర్ 31 నుంచి నవంబర్ 9 వరకు పఠాన్‌లోని " హేమచంద్రాచార్య నార్త్ గుజరాత్ యూనివర్సిటీలో జరగబోయే ప్రీ ఆర్ డీ క్యాంపుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి ఉషారాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్. షమ్స్ అక్తర్ కుమారి కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో తెలి యజేశారు. ఇందు లో భాగంగా కళాశాల విద్యార్థి ఇందుశ్రీని కళాశాల అధ్యాపక, అధ్యాప కేతర బృందం విద్యార్థి నను లం అభినందించారు.



# ఎర్రచందనం స్మగ్లర్లకి ఐదేళ్ల జైలు, రూ.6 లక్షల జరిమానా

## తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహ మూర్తి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లు ఒకొక్కరికి



ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి సోమవారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్‌ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. స్పెషల్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 51/2017 కేసులో ఈ ముద్దాయిలు తిరుపతి పెరుమాళ్ళ పల్లి, టీఎన్ పాళెం నిషేదిత రిజర్వు ఫారెస్ట్ పరధిలో ఎర్రచందనం చెట్ల కోసం శేషాచలం అడవుల్లోకి ప్రవేశించి పట్టుబడ్డారు. వీరిద్దరిలో ఒకరు తమిళనాడు వేలూరు జిల్లాకు చెందిన సుబ్రమణి సతీష్‌కుమార్ కాగా మరొకరు తిరువన్నామలైకు చెందిన కుల్లయన్ వెంకటేష్ వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించారు.

### పుత్తూరు అటవీ పరిధిలో 19 ఎర్రచందనం దుంగలు స్వాధీనం... ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

తిరుపతి జిల్లా పుత్తూరు అటవీ ప్రాంతంలోని నారాయణవనం వద్ద 19ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బరాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఎఆర్ఎస్ఐ ఎన్.ఈశ్వర్‌రెడ్డి టీమ్ ఆదివారం కైలాస కోన నుంచి కూంబింగ్ చేపట్టింది. వీరు పుత్తూరు అటవీ పరిధిలోని నారాయణవనం సమీపంలోని సింగారకోన రోడ్డు కన్నికలమ్మ ఆలయం సమీపం వద్దకు చేరుకోగా, అక్కడ ఇద్దరు వ్యక్తులు కనిపించారు. టాస్క్‌ఫోర్సు పోలీసులను చూసిన వారు పారిపోవడానికి ప్రయత్నించగా, వెంబడించి చుట్టుముట్టారు. ఆ పరిసర ప్రాంతాల్లో పరిశీలించగా, 19ఎర్రచందనం దుంగలు కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకుని, పట్టుబడిన వ్యక్తులను అరెస్టు చేశారు. వారిని స్థానికులుగా గుర్తించారు. వారిని, దుంగలతో పాటు తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి, ఏసీఎఫ్ శ్రీనివాస్‌లు విచారించగా, ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# కపిలేశ్వరాలయంలో శాస్త్రోక్తంగా దక్షిణామూర్తి హోమం

## వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి దివ్యకల్యాణం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కపిలేశ్వర స్వామి వారి ఆలయంలో నెల రోజుల పాటు జరుగుతున్న హోమ మహోత్సవాల్లో భాగంగా సోమవారం దక్షిణామూర్తి హోమం శాస్త్రోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8 నుండి 11 గంటల వరకు దక్షిణామూర్తి హోమం, పూర్ణా హుతి, కలశ ఉద్వాసన, మహాశాంతి అభిషేకం, దక్షిణామూర్తి కలశాభిషేకం నిర్వహించారు.

**సుబ్రహ్మణ్య స్వామివారి దివ్యకల్యాణం....** సాయంత్రం 5.30 గంటలకు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి దివ్యకల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.

**అక్టోబరు 28న నవగ్రహ హోమం....** 28న నవగ్రహ హోమం జరుగనుంది. గృహస్తులు రూ.500 చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కంద షష్టి పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వి, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యదర్శికి ఎమ్మెల్యే పాశిం నివాళి



**గూడూరు, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు వెన్నంటి తోడుగా నిలిచిన మంచి మనిషి షేక్ కలేషా మృతి తీరని లోటని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం కాలేషా నివాసంలో ఆయన మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ సిపిఐ కార్యదర్శిగా షేక్ కాలేషా సేవలు పేదలకు మరువ రానివన్నారు. భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ప్రకాష్ మృతదేహానికి నివాళులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం కేఎం పురం దళితులకు చెందిన ప్రకాష్ హెడ్ కానిస్టేబుల్ పుత్తూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అనారోగ్యంతో మృతిచెందడంతో మృతదేహానికి పుత్తూరు చెందిన సిబ్బంది గ్రామస్తులు మృతదేహానికి పూలు మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిధి గుర్రప్ప రిటైర్డ్ టీచర్. సుబ్రహ్మణ్యం టీచర్ చెల్లయ్య, గాజంకి వెంకటేష్,తదితరులు పాల్కొన్నారు.

## పుదూరు లక్ష్మణ్ రెడ్డికి బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బిపి అగ్రహారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుదూరు లక్ష్మణ్ రెడ్డి అనారోగ్యంతో సోమవారం మరణించారు. వారి పార్థివ దేహానికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, ఆర్కాట్ శంకర్, ఆర్కార్డు ముత్తు, అడ్వకేట్ లక్ష్మీపతి, సోమిరెడ్డి భరత్ రెడ్డి, కంట ఉదయ్ కుమార్, సాధన మున్నా రాయల్, కంచి గురవయ్య, బాల గౌడ్, జీవీకే రెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

## వర్షాలకు నష్టపోయిన వరిసాగు రైతులు జాగ్రత్తలు పాటించండి



**పెనుమూరు, మేజర్ న్యూస్:** అకాల వర్షాల వల్ల వరి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆ పంట పొలాలను సోమవారం మండలంలోని తాటిమాకులపల్లి, చార్వగానిపల్లి, చింతపెంట, కామ చిన్నయ్య పల్లి, కలికిరి గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ రామకృష్ణారావు వరి సాగులో నష్టపోయిన రైతులకు పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటించాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ కోతకి సిద్దంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయరాదు. కోసిన పూర్తిగా ఆరని పనలను తుఫాను వాతావరణ నేపథ్యంలో కుప్పలు వేసేటప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప్పవేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించుకోవచ్చు. అలాగే కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లైతే గింజ మొలకెత్తకుండా ఉండడానికి 5% ఉప్పు ద్రావణాన్ని పనలపై పడేవిధంగా పిచికారీ చేయాలి. ఒక వేళ పొలం లో నీరు నిలిచి ఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకొని విడగొట్టి ఉప్పు ద్రావణం చల్లుకోవాలి. వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసి ఎండబెట్టి నూర్చుకోవాలి.కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని వర్షానికి తడవకుండా భద్రపరుచుకోవాలి. అదేవిధంగా నూర్చిన ధాన్యం 2-3 రోజులు ఎండ బెట్టడానికి వీలు కాకపోతే కుప్పలలో గింజ మొలకెత్తడమే కాక రంగు మారి చెడు వాసన వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో నష్టాన్ని నివారించడానికి ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పు, 20 కిలోల పొడి ఊక కలిపి ధాన్యం పోగు పెట్టడం వల్ల గింజ మొలకెత్తకుండా, చెడిపోకుండా నివారించుకోవచ్చు. ఎండ కాసిన తరువాత ధాన్యాన్ని ఎండబోసి, తూర్పార బట్టి నిలవ చేసుకోవాలి. గింజ రంగు మారకుండా ఉండటానికి లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా రెండు గ్రాముల కార్బెండిజం, మాంకోజెబ్ లేదా 1 మీ.లీ ప్రోపికొనజోల్ మందును పిచికారి చేయాలి వారు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం చిత్తూరు డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు ఎన్.వి సరళ, బి వజంత, పి నాగమణి, హారతి, మండల వ్యవసాయ అధికారి సుహార్ లత, విఐఏలు ఢిల్లీ బాబు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎంఎల్ఏ పాశిం సునీల్‌కుమార్ పంపిణీ చేశారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పదహారు మందికి 16 లక్షల 67 వేల 805 రూపాయుల చెక్కులను పంపిణీ చేశారు. గూడూరు పట్టణం చెందిన ఏడు మందికి చిల్లకూరు మండలం కు చెందిన ఏడుగురుకి కోట ఒకరు, వాకాడు ఒకరు, చిట్టమూరు మండలం ఇద్దరు లబ్దిదారులకు చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యేని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు.



## నగరి నారాయణ పాఠశాలలో ఘనంగా కాన్ఫరెన్స్ నిర్వహణ



**నగరి, మేజర్ న్యూస్:** స్థానిక నగరి నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డీ జీ మ్ కొండల రావు మరియు ఎ జీ మ్ (శ్రీనివాసుల రావు ప్రారంభించారు. ఎ జీ మ్ (శ్రీనివాసుల రావు "స్టూడెంట్ లెడ్ కాన్దరెన్స్ గురించి పస్తావిస్తూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు బోధన- అభ్యాస సామాగ్రి ( టి ఎల్ ఎం ఎస్) ఆధారంగా తరగతి గదిలో నేర్చుకున్న కాన్సెప్టులను సమర్థవంతంగా వివరించిన విధానాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, (పిన్సిపల్ కార్తిక్ , ఆర్ ఐ కిరణ్ కుమార్ నాయుడు గ, కో ఎ- సుదర్శన్, సి ఓ వై దాక్షయణి, సి ఓ జి. వరలక్ష్మి పాల్గొన్నారు.

## మాతమ్మ గుడికి పట్టా మంజూరు చేయాలి

**బంగారుపాలెం మేజర్‌న్యూస్:** మండలం కు చెందిన 172 మొగిలి వెంకటగిరి రెవిన్యూ గ్రామానికి చెందిన తగ్గువారిపల్లి గ్రామపంచాయతీకు సంబంధించిన ఆది ఆంధ్ర రెడ్డి పల్లి కాలనీ నందు వెలసియున్న శ్రీ మాతమ్మ గుడికి పట్టా మంజూరు కొరకు మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. అందజేసిన వెంటనే మండల తాసిల్దార్ సంబంధిత అధికారులు వారినిపిలిచి వెంటనే ఈ వినతి పత్రం పైన సమగ్ర విచారణ చేసి వెంటనే వారికి నివేదిక ఇవ్వవలసిందిగా మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద సంబంధింత అధికారి వారికి తెలియచేసి వారికి వెంటనే పట్టా మంజూరు చేయడమైనది.



## తుఫాను పట్ల ఎలాంటి భయంతో చందాల్సిన అవసరం లేదు

### చెరువులు నిండాయి...అప్రమత్తంగా ఉండాలి

### - తహశీల్దార్ పార్థసారథి - ఎంపీడీవో వీరేంద్ర



**యాదమరి మేజర్‌న్యూస్ :** తుఫాన్ వల్ల మండలంలో ప్రజల ప్రవర్తన ఉండాలని తాసిల్దార్ పార్థసారథి ఎంపీడీవో వీరేంద్ర తెలిపారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అందరూ అధికారులు అందుబాటులో ఉండాలని కోరారు. గత నెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులు దాదాపుగా నిండాయని,వాటి సమీప ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహశీల్దార్ పార్థసారథి అన్నారు.సోమవారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎంపిడిఓ వీరేంద్ర తో కలసి మొంతా తుఫానుపై విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాలకు మండలంలోని 59 చెరువులకు గాను 27 చెరువుల్లో నిండాయి అని అన్నారు.రాష్ట్రంలో భీభత్సంగా సృష్టిస్తున్న మొంతా తుఫాను మండలంలో దాని ప్రభావం అంతగా ఉండకపోవచ్చని ,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అయితే రెండు రోజులు పాటు తుఫాను ప్రభావం ఉన్న నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేశామన్నారు.క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని రెవెన్యూ ,సచివాలయం సిబ్బందికి ఆద్దేశించామని అన్నారు.నీటి ప్రవాహం అధికంగా ప్రదేశాలలో హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేశామని..అక్కడ పోలీసు సిబ్బందిచే 24 గంటలూ పర్యవేక్షించే లా చర్యలు తీసుకున్నామని చెప్పారు.ప్రతీ సచివాలయంలో మినీ జనరేటర్లు ను సిద్ధం చేశామన్నారు. సమావేశంలో ఇరిగేషన్ ఏయి ఉషారాణి ఇరిగేషన్ ఏయి ఉషారాణి పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధం కండి

- ప్రాణ, ఆస్తి నష్టాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలి
- తుఫాను ప్రభావిత గ్రామాలలో పునరావాస క్రేంద్రాలు ఏర్పాటుచేయాలి
- తుఫాను ప్రభావిత గ్రామాలలో పునరావాస క్రేంద్రాలు ఏర్పాటుచేయాలి
- మొంథా తుఫాన్ ప్రత్యేక అధికారి గిరీషా
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు, సూచనల మేరకు మొంథా తుఫాను కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మొంథా తుఫాన్ జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా పేర్కొన్నారు, సోమవారం సాయంత్రం సమయంలో ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యలు, పునరావాస కేంద్రాల ఏర్పాట్లపై సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో చిత్తూరు మున్సిపాలిటీ కమిషనర్ తో, ఇరిగేషన్ అధికారులతోజిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. సమావేశంలో మొంథా తుఫాన్ జిల్లాప్రత్యేక అధికారి మాట్లాడుతూ తుఫాను ప్రభావిత గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, తుఫాను షెల్లర్లతో పాటు అవసరమైతే పాఠశాలలు, కళాశాలలు మొదలైన ప్రభుత్వ భవనాలను పునరావాస కేంద్రాలుగా వినియోగించుకోవాలని తెలిపారు. తీరప్రాంత, తుఫాను ప్రభావిత గ్రామాల ప్రజలతో పాటు గ్రామాలలో పాడుబడిన, వర్షాలకు నానిపోయిన ఇళ్లలో గల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. తుఫాను ప్రభావిత గ్రామాల ప్రజలను తప్పని సరిగా పునరావాస కేంద్రాలకు తరలించాలని, ప్రజల తరలింపులో ఎమైనా యిబ్బందులు ఎదురైతే పోలీసుల సహకారం తీసుకోవాలని తెలిపారు. పునరావాస కేంద్రానికి తరలించే ప్రజలకు మూడురోజులకు సరిపడా నిత్యావసరసరుకులు ముందుగానే సేకరించి సిద్ధం చేసుకోవాలని, అక్కడే ఆహారం వండి అందించాలని, మరగబెట్టిన మంచినీటినే ప్రజలకు అందించాలని, చిన్న పిల్లలకు పాలు అందించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసిన పాఠశాలల సిబ్బంది విధులకు హాజరై, పునరావాస విధులలో పాల్గొనాలని ఆదేశించారు. నిత్యావసర సరుకులు చౌకధరల దుకాణాలు లేదా సురక్షిత ప్రాంతాలలో స్టాకు చేసుకోవాలని సివిల్ సప్లయి అధికారులను ఆదేశించారు. 108,104,102 వాహనాల వివరాలు, వైద్య సిబ్బంది మెబైల్ నంబర్లు వివరాలు కంట్రోల్ రూం లలో సిద్దంగా ఉంచుకోవాలని తెలిపారు. హైరిస్కు గల గర్భిణీ స్త్రీలను ముందుగానే ఆసుపత్రులలో చేర్పించాలని, గర్భిణీతో వారి సహాయకులకు వసతి సదుపాయం ఏర్పాటుచేయాలన్నారు. పునరావాస విధులలో అందుబాటులో గల ఇతరశాఖల సిబ్బందిని కూడా వినియోగించుకోవాలని తెలిపారు. మంచినీరు కలుషితం కాకుండా పైపులను తనిఖీచేయాలని, క్లోరినేషను చేసిన మంచినీటినే ప్రజలకు సరఫరా చేయాలన్నారు. మంచినీటి పథకాల వద్ద జనరేటర్లు సిద్దంగా ఉంచుకోవాలన్నారు. తఫాను అనంతరం అంటువ్యాదులు ప్రభలకుండా పారిశుద్యం మెరుగుపరుచుటకు అవసరమైన సిబ్బందిని సిద్దంచేసుకోవాలని, బ్లీచింగు నిల్వలు సిద్దంగా ఉంచాలని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన వాహనాలను సమకూర్చుటకు రవాణాశాఖ అధికారులు వివరాలతో సిద్దంగా ఉండాలన్నారు. జిల్లాలో మొత్తం 4122 చెరువులో ఉండగా వాటిలో 1305 చెరువుల 100 శాతం 723 చెరువులు 75 శాతం నిండాయి,1093 చెరువులు శాతం నిండాయి, మిగిలిన చెరువులు 25% శాతంతో నిండాయని తెలిపారు. ఎన్టీఆర్ జలాశయం ద్వారా ఐదు గేట్ల ద్వారా నీటిని క్రిందకి విడుదల చేయడం జరిగింది. చెరువులను నిరంతరం పర్యవేక్షించాలని, ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షపాతం, నీటి ప్రవాహాన్ని అంచనా వేసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గండ్లు పడే అవకాశమున్న, గుర్తించిన ప్రమాదకర ప్రదేశాలలో సిద్ధంచేసుకొన్న మెటీరియల్తో తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించి పొలాలలో నీరు వెంటనే తొలగించాలన్నారు. 24 గంటలకు మించి నీరు నిల్వఉంటే పంటలు పాడవుతాయని, కావున వెంటనే నీటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని, చెరువులలో చేపలు నష్టపోకుండా అవసరమైన రక్షణచర్యలు చేపట్టాలని తెలిపారు. పశువులకు అవసరమైన దాణాను కూడా రైతులకు ముందుగానే అందించాలని సూచించారు. తుఫానులో పంటలు, ఆస్తి నష్టం ఏర్పడితే వివరాలను వెంటనే నివేదించాలని, పూర్తి వివరాలను ప్రభుత్వానికి నివేదించేంత వరకు, తదుపరి ఆదేశాల వరకు మండల ప్రత్యేక అధికారులు, సిబ్బంది మండలంలోనే ఉండాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహా ప్రసాద్ ఆర్డబ్ల్యూఎస్ఎస్సి ఈ ప్రసన్న కుమార్, ఎస్సీ ఈ ఇరిగేషన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణమూర్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వైఎస్ఆర్సిపి నాయకులు పోలస్వామి స్వర్ణమూర్తి ఇటీవల కంటి చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి ఆరోగ్య విషయాలు తెలుసుకుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పగడాల రాజు, కంట ఉదయ్ కుమార్, ఎస్ వి ఆర్ ప్రభాకర్, రామచంద్రారెడ్డి, మున్నా రాయల్, శ్రీవారి సురేష్,పటాన్ ఫరీద్, మొగరాల గణేష్, చంద్ర, జై చంద్రారెడ్డి,జీవీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**నగరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి నాయకులు సతీష్ నాగరాజు అధ్యక్షతన గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మున్సిపాలిటీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్స్ శానిటేషన్ కార్మికుల ను రెగ్యులర్ చేయాలని మరణించిన మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యులకు పి ఎఫ్ క్లెయిమ్ చేయాలని ఇతర ప్రధాన సమస్యల మీద నవంబర్ 3వ తేదీన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో సమ్మె చేపట్టే విషయంలోరాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా నగరి మున్సిపాలిటీ పరిధిలో కార్మిక సంఖ్యను పెంచి కార్మికులకు పనిబారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ విధానములో జరుగుతున్న జాప్యాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఉద్యోగ కల్పన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సి ప్రకటించి ఐ. ఆర్ 30% ఇవ్వాలి. పర్మినెంట్ కార్మికుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. మున్సిపల్ సమ్మె విరమణ



ఒప్పందంలో భాగంగా వర్క్ ఆఫ్ నేచర్ బట్టి ప్రస్తుతం పని చేస్తున్న, కార్మికులకు వేతనాలు పెంచి చెల్లింపులు చేపట్టాలి. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ అనుబంధం ) నగరి మున్సిపాలిటీ యూనియన్ కార్యదర్శి మురళి నాయకులు సతీష్ రాము రమేష్ దశరథ జానకిరామ్ నాగరాజు,చినురాసు,అర్జున్ యేసయ్య ఎల్లమ్మ విమల పార్వతి వెంకటమ్మ , కుట్టి కాంచన కార్మికులు పాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వరద ప్రభావిత ప్రాంతాల్లో తాసిల్దార్ పద్మావతి పర్యటన**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ పద్మావతి పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో కాలువలు, నీరు నిలిచే ప్రాంతాల భారీ వర్షాల ప్రభావంతో వాగులు, వంకలు ఉప్పొంగి రహదారులపైకి వరద నీరు చేరే ప్రాంతాలను సోమవారం ఓజిలి తాసిల్దార్ పద్మావతి కురుగొండ, మానమాల, పున్నేపల్లి గ్రామాల్లోని వద్ద వరద ఉధృతి స్వయంగా పరిశీలించడానికి తాసిల్దార్ పద్మావతి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ప్రజలు సురక్షితంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లరాదని ఆమెహెచ్చరించారు. స్థానిక పరిస్థితులను అంచనా వేసి అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వాతావరణ, విపత్తుల నిర్వహణ శాఖ సూచన మేరకు ప్రజలందరినీ అప్రమత్తం చేసినట్లు తెలిపారు. తుఫాన్‌ను ఎదుర్కొవడానికి, ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికార యంత్రాంగం, సిబ్బంది చేసే సూచనలను ప్రజలందరూ పాటించాలని సూచించారు. ముఖ్యంగా రైతులు తమ పంటల ఉత్పత్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని, వ్యవసాయ అను బంధ శాఖల అధికారులు చెప్పే సూచనలు పాటించాలని తెలిపారు. ఈ సందర్శనలో ఎంపీడీవో నారాయణరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ , రెవెన్యూ సిబ్బందికలిసి వరద పరిస్థితులను సమీక్షించారు.







# ఏనుగుల బారినుండి రైతులకు పూర్తి రక్షణ కల్పించాలి..

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమాపతి నాయుడు

**పలమనేరు, మేజర్ న్యూస్:** ఏనుగుల బారి నుండి రక్షణ కల్పించాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఉమాపతి నాయుడు అటవి శాఖ అధికారి సుబ్బరాజుకు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో ఏనుగుల దాడుల నుండి పంటలతోపాటు రైతులకు పూర్తి రక్షణ కల్పించి గజ దాడులను అరికట్టెందుకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని చిత్తూరు జిల్లాలో సుమారు 3 లక్షలా 40 వేలపైన రైతు కుటుంబాలు పూర్తిగా వ్యవసాయాన్ని నమ్ముకుని కాయకష్టంతో శ్రమజీవులై జీవిస్తున్నారని ఈ నేపథ్యంలో కొన్ని సంవత్సరాలుగా ఏనుగులు కర్నాటక రాష్ట్రం నుంచి గుంపులవారీగా వచ్చి చిత్తూరు జిల్లాలోని అడవి ప్రాంతాలైన కుప్పం, రామకుప్పం, పలమనేరు, బంగారుపాళ్యం, పులిచెర్ల, సోమల, ఐరాల, కల్లూరు,తదితర ప్రాంతాల్లో ఏనుగులు ఎక్కువగా సంచారం చేస్తూ ఇప్పటికి వీటి సంఖ్య పెరిగి సుమారు 125 ఏనుగులు ఉన్నాయని అందులో కొన్ని ఏనుగులు అనేక కారణాలతో మరణించగా ఇంకనూ వందకు పైగా ఉన్నాయని ఇవన్నీ ప్రాంతాలవారిగా విడివిడిగా విడిపోయి అడవి ప్రాంతాలలో ఉంటూ సమీప పంట పొలాలపై రాత్రి పగలు తేడా లేకుండా ప్రతినిత్యం పంటపొలాలను ధ్వంసం చేయడమే కాకుండా పొలాల వద్ద నివాసముంటున్న ఇళ్లను,పూరిగుడిశెలను,పశువుల షెడ్లను, పట్టుపురుగుల షెడ్లను, ధ్వంసం చేస్తూ సమీప గ్రామాలపై కూడా చొరబడి మూగజీవాలైన పాడి పశువులను,గేదెలను, గొర్రెలను,మేకలను సైతం లెక్కచేయక అతి క్రూరాతి క్రూరంగా చంపేస్తున్నాయని అన్నారు. వీటిని తరిమెందుకు ప్రయత్నిస్తున్న అటవీశాఖ అధికారులు,ట్రాకర్స్, రైతులపై కూడా అతి క్రూరంగా వారిపై తిరగబడి దాడిచేసి ఇప్పటికే ఎంతోమందిని చంపి పొట్టన పెట్టుకుంటున్నాయని మరికొందరు బలమైన గాయాలతో ఇప్పటికీ కోలుకోలేని స్థితిలో మంచానికే పరిమితమైకొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఇలాంటి సంఘటనలు పలమనేరు,కుప్పం, రామకుప్పం, పులిచెర్ల, సోమల, కల్లూరు, ఐరాల, చంద్రగిరి, దామలచెరువు, తదితర ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు పంట పెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పులు చేసి వేసుకున్న పంటలకు పగటిపూట వేలకులది కోతుల బెడద.రాత్రిపూట ప్రతినిత్యం గుంపుల వారీగా ఏనుగులతోపాటు అడవి పందులు.జింకల బెడదలతో రైతులు వేసుకున్న పంటలు పూర్తిగా చేతికందక ఏళ్ళతరబడి నష్టపోతూనేవున్నారని తెలిపారు. రైతులు పంట పెట్టుబడులకు పంటలపై తీసిన ప్రైవేటీ. బ్యాంకు అప్పులను కట్టలేక అప్పుల పాలై అలమటిస్తున్నారని మరికొందరు తీసిన అప్పులకు వడ్డీలు కూడా కట్టలేక మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రస్తుత వ్యవసాయ పెట్టుబడులు కూలీల రేట్లు భారీగా పెరిగాయని తెలిపారు.



ఈ నేపథ్యంలో ఏనుగులు వలన జరిగే పంట నష్టాలకు ప్రభుత్వ ఇస్తున్న నష్టపరిహారం ఎక్కడికి సరిపోదని 100 శాతం పంట నష్టానికి ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం 10 శాతం కూడా ఇవ్వడం లేదని తెలిపారు. అది కూడా పంటలకు మాత్రమే ఇండ్లు,పశువుల షెడ్లు,వ్యవసాయ బోరు మోటార్లు,పైపులు,పశుగ్రాసం మరికొన్ని వాటిని నష్టపరిస్తే ఏమి ఇవ్వమని అట్టవిశాఖ వారు అంటున్నారు. ఏనుగులతో పాటు అడవి జంతువుల వలన జరిగే నష్టాలను వ్యవసాయానికి సంబంధించిన వాటన్నిటికీ వ్యవసాయ బోర్లతో పాటు అన్ని పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారాన్ని 5 రెట్లు పెంచి పంటలవారీగా పంట పెట్టుబడులకు అనుగుణంగా ప్రస్తుత మార్కెటు రేటు ప్రకారం ఇవ్వాలన్నారు. అడవి సమీప ప్రాంతాల్లోని రైతుల పంట పొలాలను కాపాడుకునేందుకు అటవీశాఖ అధికారుల ఆమోద మేరకు.ఇద్దరూ లేక ముగ్గురు రైతులు కలిసి వారి వ్యవసాయ పొలాలకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు కొరకు 100 శాతం పూర్తి సబ్సిడీలతో ఇలాంటి రైతులను ప్రభుత్వం గుర్తించి వెంటనే వెసులుబాటు కల్పించాలని తెలిపారు. ఈ విషయాన్ని గత 15 ఏళ్ళుగా అనేకసార్లు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు తెలియపరుస్తూనే వున్నామని కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. పంటపొలాలపై ఏనుగులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గతంలో పలమనేరు అటవీ సమీప ప్రాంతాల్లో పంట పొలాలపై ఏనుగులు రాకుండా కొన్నిచోట్ల కందకాలతో పాటు సోలార్ పెంచింగ్ ఏర్పాటు చేశారని కొన్నిచోట్ల కొండలు. గుట్టలు.బండరాళ్లు ఉన్న ప్రాంతాల్లో అలాగే వదిలేశారని అటువంటి ప్రాంతాల్లో కూడా పూర్తి స్థాయిలో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలనీ గతంలో చేపట్టిన పనులన్నీ పూర్తిగా పాడైపోయి అధిక వర్షాలకు కందకాలు పూర్తిగా పూడిపోయాయని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఏనుగులలే కాళ్ళతో తొక్కి కందకాలను పూడ్చేసి వస్తూనే వున్నాయని వీటి కొరకు అప్పటి ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చు చేసి కాంట్రాక్టర్లు లాభ పడినారే కానీ (ప్రజాధనం వృదాతహా) అన్నట్టు దీనివలన రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదని తెలిపారు. గత ప్రభుత్వంలో పలమనేరు సమీపంలోని ఇంద్రానగర్ నుండి గబ్బిళ్ళకోటూరు వరకు.కర్ణాటక న్యూ మోడల్ తో హ్యాంగింగ్ సోలార్ ఫెన్సింగ్ లను కొంత దూరం వేసి అక్కడికే ఆపేశారని ఇంకను గుడియాత్తం రోడ్డు మార్గాన ఇంద్రానగర్ నుండి కాలవపల్లి చెక్ పోస్ట్ కు అవతల ఉన్న చెత్త పెంట గ్రామం వరకు సోలార్ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అడవి ఏనుగులను అరికట్టేందుకు కుంకీ ఏనుగులతో ప్రభుత్వ చేపట్టిన ప్రయత్నం చాలా మంచి ప్రయత్నమే. కానీ ఈ కుంకీ ఏనుగులు ఉన్న గ్రామ పరిధిలో కొంతవరకు నివారించవచ్చు. కానీ వీటితో జిల్లా అంతటా మారుమూల సుదూర ప్రాంతాల్లో తిరిగి కాపాడ లేవు. ప్రస్తుతం ఏనుగులు పంటపొలాలపై రాకుండా వాటికోసం అడవుల్లో ఆహార ఉత్పత్తుల కోసం వాటికి కావలసిన మేత.త్రాగునీటి కుంటలతో పాటు మొక్కలను పెంచి వాటికి కావలసిన అనేక మౌళిక సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేసి అడవి చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేపట్టి వాటి శాశ్వత నివారణ చర్యల కొరకు మనకు పక్కనున్న కర్నాటక తమిళనాడు,కేరళ, మహారాష్ట్ర,తదితర రాష్ట్రాల్లో చేపడుతున్న విధానాన్ని పరిశీలించి,అక్కడ రైతులకు ఇస్తున్న నష్టపరిహారం కొత్త జీవోల విధానాన్ని అనుసరించి మన రాష్ట్రంలో కూడా కొత్త జీవోను వెంటనే అమలుపరచి అదే తరహాలో రైతులకు నష్టపరిహారం ఇప్పించి ఏనుగుల శాశ్వత స్థావరాల కొరకు మూడు రాష్ట్రాల సరిహద్దుల మధ్య ఎలిఫెంట్ క్యారిడార్ నిర్మాణం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి వాటికి కావలసిన నిధులను కేటాయించి వాటి శాశ్వత నివారణ చర్యల కొరకు ప్రభుత్వం నిర్దిష్టమైన వార్షిక ప్రణాళికను రూపొందించేందుకు రైతులతో పాటు ప్రజాప్రతినిధులతో చేర్చించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదంతో రైతులను సహకార భాగస్వాములను చేసి ఏనుగుల బారినుండి రైతులకు.పంటలకు పూర్తి రక్షణ కల్పించి అడివి జంతువుల వలన ఎటువంటి ప్రాణ,పంట నష్టాలు జరగకుండా రైతాంగాన్ని ఆదుకోవాలని ఏ ఐ కె ఎం ఎస్ చిత్తూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఉమాపతి నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# భాను ప్రకాష్ రెడ్డికి వస్తున్న బెదిరింపు కాల్స్‌పై విచారణ చేయాలి..

- బోర్డు మెంబర్ కే రక్షణ లేకుంటే సామాన్యుడి పరిస్థితి ఏంటి?
- జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబు




**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి పరకామణిలో వందల కోట్ల దొంగతనానికి సంబంధించి వీడియోలను బయట పెట్టినందుకు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు మెంబర్ అయినటువంటి భాను ప్రకాష్ రెడ్డికి వైసీపీ నుంచి వస్తున్న బెదిరింపు కాల్స్ పై పోలీసు విచారణ చేయాలని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవమైన తిరుమల శ్రీవారి ఆలయంలోని పరకామణిలో వందల కోట్ల రూపాయలు ఐదేళ్ల వైసిపి పాలనలో రవికుమార్ అనే ప్రైవేట్ మట్టానికి చెందిన వ్యక్తి చేత లూఠి చేయబడిందన్నారు. అలాంటి వ్యక్తిని చట్టపరంగా శిక్షించకుండా అప్పటి టీటీడీ బోర్డు చైర్మన్, ఈవో పోలీస్ అధికారులతో చేతులు కలిపి కోర్టు నందు లోక్ అదాలత్ ద్వారా కేసును రాజీ చేసుకున్నారని మండిపడ్డారు. ఈ చోరీ విషయానికి చెందిన వీడియోలను బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి ఇప్పుడు బహిర్గతం చేశారని,దీంతో తప్పు చేసిన వారు ఆయనకు ఫోన్ చేసి చంపేస్తామని,అలాగే ఆ వీడియోలను భాను ప్రకాష్ రెడ్డికి ఇచ్చిన వ్యక్తిని సైతం మట్టు పెడతామని ఫోన్లలో బెదిరించడం దుర్మార్గమన్నారు. గత 20 ఏళ్లుగా స్వామి వారికి అత్యంత వీర భక్తుడిగా ఉంటూ, తిరుమలలో ఏ చిన్న పొరపాటు జరిగిన తక్షణం స్పందించే వ్యక్తి భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తికే ప్రాణహాని ఉన్నప్పుడు..ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని వాపోయారు.స్వామివారి సొత్తును చోరీ చేసిన రవికుమార్ భార్యను ఐదు కోట్లు ఇస్తే ఈ కేసు నుంచి తాను తప్పుకుంటానని భాను ప్రకాష్ రెడ్డి చెప్పాడని వైసిపి వారు దుష్ప్రచారం చేస్తున్నారు.అదే నిజమైతే దానిని నిరూపించాల్సిన బాధ్యత కూడా వైసిపి వారిదేనన్నారు. ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలందరూ భయభ్రాంతులకు గురై నిద్రలేని రాత్రులు గడిపారని, ప్రస్తుత కూటమిపాలనలో ప్రజలందరూ ప్రశాంతంగా జీవిస్తున్నారని అన్నారు. పరకామణి చోరీ విషయంలో వీడియోలను అప్పుడే ఎందుకు బయట పెట్టలేదని వైసిపి వారు ప్రశ్నిస్తున్నారు.నిజంగా ఆ వీడియోలను ఆరోజు బయటపెట్టి ఉంటే సాక్షాలను తారుమారు చేసి దోషులు నిర్దోషులుగా మారుతారు కాబట్టే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో వాటిని బయటపెట్టామని,ఇందులో దోషులు ఎవరో తప్పించుకోలేరని స్పష్టం చేశారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ భాను ప్రకాష్ రెడ్డి పై ఈగ వాలినా ఆ బాధ్యత వైసిపి వారిదేనని స్పష్టం చేశారు. సమావేశంలో వివిధ హిందూ సంఘాల నాయకులు హిమవంత్,వెంకట్ రాయల్,వేణు రాయల్,ఈశ్వర్ రాయల్,హరికృష్ణ,నిర్మలాదేవి, సావిత్రమ్మ ,సాయి ఈశ్వర్,శివ పాల్గొన్నారు.

# మృత్యుంజయ స్వామికి విశేష పూజలు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీ కాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వామివారి మూలవిరాట్టుకు విభూతి, చందనం, తేనే, పన్నీరు తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరించి, హారతులు ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

# పొలాల్లోకి దూసుకెళ్లిన గ్రానైట్ లారీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండల పరిధిలోని సోమాపురం సమీపంలో గంగమ్మ చెరువు కట్టపై నుంచి ఓ గ్రానైట్ లారీ అదుపుతప్పి పొలాల్లో పల్టీ కొట్టింది. 4 గ్రానైట్ దిమ్మెలతో వెళ్తున్న లారీ చెరువు కట్ట పై నుంచి పొలాల్లోకి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వర్షాలకు చెరువు కట్ట పై తేమ అధికంగా ఉండడంతో భారీ లోడ్ తో వెళ్తున్న గ్రానైట్ లారీ పొలాల్లోకి బోల్తా కొట్టినట్లు స్థానికులు తెలిపారు.

## సీనియర్ అసిస్టెంట్‌గా నాగరాజు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు పదోన్నతి పొంది పెద్దపంజాణి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా సోమవారం విధులలో చేరారు. విధులలో చేరిన నాగరాజు ను పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో శారదాదేవి, ఉపాధి హామీ ఏపిఓ మురుగేష్, కార్యాలయ పరిపాలన అధికారి సురేంద్ర, సిబ్బంది లలిత, అర్షియ పంచాయతీ కార్యదర్శులు రాజేష్ల, లత బాలాజీ, సుజాత, సచివాలయ సిబ్బంది సత్కరించారు.

## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఘనంగా గిరిజన ఉద్యమ నాయకుడు కొమరంభీమ్ వర్ధంతి



వేడుకలు నిర్వహించారు. సోమవారం చిత్తూరు రూరల్ మండలం జెర్రీమడుగు గిరిజన కాలనీలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు చంద్రన్ ఆధ్వర్యంలో ఆదివాసి నాయకుడు కొమరం భీమ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజన ఉద్యమ నాయకుడు సామాజిక సంస్కర్త కొమరం భీమ్, నిజాం పాలనకు వ్యతిరేకంగా గోండు ప్రజల హక్కుల కోసం జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో అటవీ ప్రాంతంలో నివసించే గిరిజన తెగల హక్కుల కొరకు, వారి జీవన ప్రయాణానికి అస్తిత్వానికి పోరాటం చేసిన యోధుడు కొమరం భీమ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన పెద్దలు సుబ్రమణ్యంని బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రెడ్డి మస్తాన్, స్థానికులు సుబ్రహ్మణ్యం కేశవ, లక్ష్మయ్య, సరస్వతి పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన డిఎం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణం ఆర్టీసీ డిఎం అల్తాఫ్ బస్టాండ్ నందు ఆకస్మికంగా పర్యటించారు. శనివారం రోజు కురిసిన భారీ వర్షానికి బస్టాండ్ ఆవరణం వర్షపు నీరుతో నిండిపోయింది దానికి నష్ట నివారణ చర్యలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా బస్టాండ్కు ఇరువైపులా ఉన్న రాజు కాలువలలో వ్యర్థాల వలన నీరు సరిగా పోకుండా బస్టాండ్ మరియు లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు మరియు డ్రైనేజీ వాటర్ చేరుకుంది. మరోసారి



అలాంటి ఘటనలకు తావు లేకుండా మున్సిపల్ అధికారులతో కోఆర్డినేషన్ చేసుకొని ఆర్టీసీ బస్సు ప్రాంగణం మరియు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. రాజు కాలువలను పరిశీలించారు. దుకాణాల మధ్య కాలీ ప్రదేశాలలో చెత్త ఎక్కువగా ఉండటం వలన ఆ ప్రదేశాలను క్లీన్ చేయించడం జరిగిం దన్నారు. తదుపరి బస్సు ప్రయాణికులను కలిసి వచ్చిపోయే సర్వీసులలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలపాలని కోరి వారి సమస్యలను తన దృష్టికి తీసుకురమ్మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం అల్తాఫ్, ఏడిఎం లక్ష్మీనారాయణ, ఆర్టీసీ సిబ్బంది రాజా పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మంథా తుఫాన్ కారణంగా మండలంలోని అన్నీ పంచాయతీ లనందు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని గూడూరు ఆర్‌డబ్ల్యూఎస్ గూడూరు డివిజన్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ సత్తార్ హుస్సేన్ అన్నారు. మండలం లోని చెంబడిపాళెం గ్రామం నందు స్వర్ణముఖి నది నుండి వస్తున్న సిపిడబ్ల్యు స్కీం ద్వారా త్రాగు నీటి పైప్ లైన్‌లను తనిఖీ చేశారు. ఆయన వెంట సూళ్లూరుపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఎంపిడిఓ ప్రమీల రాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్ ఉన్నారు.



## మండి యజమానులతో మార్కెట్ కమిటీ ఛైర్మన్ సమావేశం

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని మార్కెట్ కమిటీ యాడ్ ఆఫీస్ నందు సోమవారం టమోటా మండి యాజమాన్యంతో ఏ.ఎం.సీ ఛైర్మన్ సమీపతి యాదవ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండి యజమానులు మాట్లాడుతూ మార్కెట్ ఆవరణంలో త్రాగునీటి సదుపాయం కల్పించాలని, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, రోడ్డుకు మరమ్మతు చేయాలని తెలిపారు. ఛైర్మన్ మాట్లాడుతూ మన నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.



## నేదురుమల్లి ఆధ్వర్యంలో కోటి సంతకాలతో ప్రజా ఉద్యమం

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వెంకటగిరిలో కోటి సంతకాలతో కూటమి కుట్రలను తిప్పికొడదామని, వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందామని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల పరిధిలో సోమవారం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు. జోరు వానలోనూ ఇంటింటికి వెళ్లి మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ అడ్డుకోవాల్సిన ఆవశ్యకతను వివరించి ప్రజా ఉద్యమానికి మద్దతు కూడగట్టారు.అన్ని వర్గాల ప్రజల మద్దతుతో కూటమి కుట్రలను తిప్పికొడదాం అని తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అడ్డుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరికి వివరించి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భారీగా నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.



## అధిక వర్షాలు వరి పొలాలను కాపాడుకోండి

**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** అధిక వర్షాలు – వరి పొలాలను కాపాడుకోండి" చిత్తూరుజిల్లాలోకురుస్తున్న వర్షాల వల్ల పంటల పరిస్థితిని పరిశీలించుటకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి, శాస్త్రవేత్తలు, జిల్లా ఏరువాక కేంద్రం చిత్తూరు, (డాట్ సెంటర్), కోఆర్డినేటర్ డా. ఏ రామకృష్ణారావు, డా. ఎన్. వి.సరళ, డా. బి.వజంత, డా.పి.నాగమణి, డాక్టర్ హారతి, మండల వ్యవసాయ అధికారి, తవణంపల్లి, జి ప్రవీణ్, రైతు సేవ కేంద్రాలు వీ.ఎ.ఎ, నవీన్ సంయుక్తంగా కలిసి తవణంపల్లి మండలం లోని నల్ల శెట్టిపల్లి, ఉత్తర బ్రాహ్మణపల్లి పుణ్య సముద్రం గ్రామాలలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించడం జరిగినది. ప్రస్తుతం వరి పొలాలు పంట కోతకు సిద్ధంగా ఉన్నాయి. వరి పొలం కోతకు సిద్ధంగా ఉన్న 3గ్రామాలలో 7 ఎకరాలలో ఇటీవల కురిసిన వర్షాలకు వరి కంకులు పడిపోయి నట్లు జరిగినట్లు గమనించడం జరిగినది. అధిక వర్షాల వల్ల వరి కంకులు కింద పడిపోయి మొలకలు రావడం గమనించడంజరిగినదిఅధిక వర్షాలకు వరి పంట నష్టపోకుండా ఈ క్రింది జాగ్రత్తలను పాటించాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. కోతకి సిద్ధంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయరాదు. కోసిన పూర్తిగా ఆరని పనలను తుఫాను వాతావరణ నేపథ్యంలో కుప్పలు వేసేటప్పుడు ఎకరాకు 25కిలోల ఉప్పును పనలపై చల్లు కుంటూ కుప్పవేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించుకోవచ్చు. కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లైతే గింజ మొలకెత్త కుండా ఉండడానికి 5% ఉప్పు ద్రావణాన్ని పనలపై పడేవిధంగా పిచికారీ చేయాలి. ఒక వేళ పొలం లో నీరు నిలిచి ఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకొని విడగొట్టి ఉప్పు ద్రావణం చల్లుకోవాలి. వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసి ఎండబెట్టి నూర్చుకోవాలి. కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని వర్షానికి తడవకుండా భద్ర పరుచుకోవాలి. నూర్చిన ధాన్యం 2–3 రోజులు ఎండ బెట్టడానికి వీలు కాకపోతే కుప్పలలో గింజ మొలకెత్తడమే కాక రంగు మారి చెడు వాసన వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో నష్టాన్ని నివారించడానికి ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పు మరియు 20 కిలోల పొడి ఊక కలిపి ధాన్యం పోగు పెట్టడం వల్ల గింజమొలకెత్తకుండా, చెడిపోకుండా నివారించుకోవచ్చు అన్నారు.

## తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు శాంతిపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో మండల సంన్వయ సమవేశం శాంతిపురం మండల పార్టీ కార్యాలయము నందు జరిపించారు. ఈ కార్యక్రమనికి పిఎంకె ఉడ ఛైర్మన్ డా. సురేష్ బాబు, మండల మాజీ పార్టీ అధ్యక్షులు భాష్యం విశ్వనాథ్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రాజేంద్ర ప్రసాద్ , నాగరాజ్ , గుంజర్లపల్లి సర్పంచ్ జనార్ధన్ రెడ్డి , యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ పంచాయితీలు అధ్యక్షులు,నామినేటెడ్ డైరెక్టర్‌లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



## కలెక్టర్ గారూ... రాజీవ్ నగర్ ప్రాంతంలో ప్రజా సమస్యలు పరిష్కారం చేయండి

### ఆ ప్రాంత ప్రజలు ఆవేదన

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ ప్రాంతంలో సుమారు 1000 కుటుంబాలు జీవిస్తున్నాయి. 2007 సంవత్సరం నుండి ఇప్పటివరకు రాజీవ్‌నగర్ ప్రాంతంలో మౌలికమైన ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదు. అరాకర వస్తువులతో ప్రజలు భయభ్రాంతులతో జీవనం గడుపుతున్నారు. ఈ ప్రాంతంలో సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పరిష్కారం చేసే నాయకుడు గానీ అధికారులు గానీ లేరు అని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించాలని పలు సార్లు విన్న వించిన ఫలితం లేదని తెలిపారు. రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు నుండి రోడ్లు, త్రాగునీరు, వీధిలైట్లు వంటి సమస్యలకు పరిష్కారం చూపలేదని తెలిపారు. రాజీవ్ నగర్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చినా కూడా పరిష్కారం లేదని తెలిపారు. ప్రజాదర్బార్, గ్రీవెన్స్ సెల్‌లకు ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోవడంలేదని తెలిపారు. రాజీవ్ నగర్ లో డ్రైనేజ్ సమస్య వర్షాకాలంలో వర్షంనీరు పోవడానికి కూడా అవకాశాలు లేకుండా ఇబ్బందులకు గురవుతున్నారు. నీటి నిల్వలు అధికంగా ఉన్నాయి. మురుగు ప్రవాహం సరిగ్గా లేకపోవడం




వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. రాజ్యం నగర్‌లో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో చాలాచోట్ల వెలుతురు లేకపోవడం వల్ల ప్రజలు భద్రతకు ప్రమాదం ఏర్పడుతోంది. రాజీవ్ నగర్ ప్రాంతంలో సక్రమమైన సిమెంట్ రోడ్లు. మట్టి రోడ్లు పాడై పోవడం, గుంతలు ఉండడం వలన వాహనాలలో ప్రయాణంలో ఇబ్బందులు పడు తున్నారు. రాజీవ్ నగర్ ప్రాంతంలో వీధి కుక్కలుతో ఇబ్బందులు పడుతున్నారు. వీధుల్లో వీధి కుక్కలు అధికంగా సంచరిస్తున్నాయి. పిల్లలు, వృద్ధులు, రాత్రి వేళల్లో ప్రయాణించే వారికి భయాందోళనలు కలుగుతున్నాయి. శ్రీకాళహస్తి ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ అధికారులు. సచివాలయం సిబ్బంది తక్షణం స్పందించి రాజీవ్ నగర్ ప్రాంతంలో ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరారు.

## మొగిలీశ్వర ఆలయంలో అన్నదానం

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజవర్గంకు చెందిన బంగారుపాలెం మండలము కు సంబంధించిన మొగిలి గ్రామంలో వెలిసిన ఉన్న కామాక్షి సమేత మొగిలీశ్వర ఆలయం నందు బంగారు పాళ్యం మండల జమీందారు వంశానికి చెందిన ఎంబి దిలీప్ మొగిలీశ్వర స్వామి ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి ప్రకాష్ రెడ్డి,



మొగిలివారిపల్లి సర్పంచ్ కావలి శ్రీనివాసులు,రాష్ట్ర సోషల్ మీడియా సెక్రెటరీ కిషోర్ కుమార్ రెడ్డి. బంగారుపాలెం మండల వైసీపీ యువత అధ్యక్షులు గజేంద్ర. కొత్తపల్లి మహేంద్ర,జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతి రాజు, కుమార్, బాలాజీ,మండల వైకాపా యువనాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగదీష్ నూతన గృహప్రవేశ కార్యక్రమం

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజవర్గ, బంగారుపాళ్యం మండలంకు



చెందిన తగ్గువారిపల్లి గ్రామపంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జగదీష్ ఇంటి గృహప్రవేశం కు వెళ్లినటువంటి మాజీ శాసనసభ్యులు మరియు సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకిరి విభాగ అధ్యక్షులు, జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ ఎంబి కుమార్ రాజా,రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి సర్దార్, సోషల్ మీడియా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ సురేంద్ర,జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతి రాజ్, బంగారుపాళ్యం మండల వైఎస్ఆర్సిపి యువత అధ్యక్షులు గజేంద్ర,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా, సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్ బాబు, , మైనారిటీ అధ్యక్షులు షాకీర్, నాయకులు మహేంద్ర, సుహేల్ అహ్మద్ పాల్గొన్నారు.

## ఓంప్రకాష్ మృతికి నివాళి

**తిరుపతి,రెవెన్యూ,మేజర్‌న్యూస్:** సీనియర్ జర్నలిస్ట్ ఓంప్రకాష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డిలు సోమవారం తిరుపతి ఎన్జీవోకాలనీలోని ఓంప్రకాష్ నివాసానికి వెళ్లి ఆయన మృతికి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి



ధైర్యం చెప్పారు. నివాళుర్పించిన వారిలో పార్టీ నగర అధ్యక్షులు ముల్లం రవిచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి భీరేంద్ర వర్మ, కార్పొరేటర్ లడ్డూ భాస్కర్, కోటి ఉన్నారు.

## రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి



చెందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎంరాజు అన్నారు. కుప్పం చంద్రన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మునిసిపాలిటీ క్లస్టర్‌లోతో సోమ వారం సమావేశం నిర్వహించారు. రైతు సేవా కేంద్రం అసిస్టంట్ రైతులతో సమేవేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం తరుపున అందుతున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## రిక్షా కార్మికునికి నిత్యావసర వస్తువులు అందజేసిన రత్నశ్రీలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మౌనిక మదర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈదా రత్నశ్రీ ఓ రిక్షా కార్మికునికి బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని లోతు వానిగుంట ప్రాంతానికి చెందిన రిక్షా కార్మికుడు షేక్ మస్తాన్ అనారోగ్య కారణంగా ఇబ్బందు లు పడడం గమనించిన మౌనిక మదర్ వెల్ఫేర్ అసోసియేషన్



వ్యవస్థాపకురాలు ఈదా రత్నశ్రీ సోమవారం తమ కార్యాలయం వద్ద 20 కిలోల బియ్యం బస్తాలతో పాటు నిత్యవసర వస్తువులు,కొంత నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ నాయుడు, సాయి నాయుడు, రేష్మ, అరుణ పాల్గొన్నారు.

## మంథా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఆర్డీఓ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి డివిజన్ ప్రజలు మంథా తుఫాన్ తో అన్ని వర్గాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి డివిజన్ రెవెన్యూ అధికారి ఎం భాను ప్రకాశ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి డివిజన్ లొ తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసరమైతేనే ప్రజలు బయటకు రావాలని కోరారు. రెవెన్యూ, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, మండల పరిషత్, పోలీస్ సిబ్బంది గ్రామాలలో పర్యటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా హెచ్చరికలు జారీ చేయాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని కోరారు. తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – శ్రీకాళహస్తి ఆర్డిఓ ఎం భాను



ప్రకాశ్ రెడ్డి. శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ , శ్రీకాళహస్తి డివిజన్ ప్రజలు మంథా తుఫాన్ తో అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి డివిజన్ రెవెన్యూ అధికారి ఎం భాను ప్రకాశ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి డివిజన్‌లో తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసర మైతేనే ప్రజలు బయటకు రావాలని కోరారు. రెవెన్యూ, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మండల పరిషత్, పోలీస్ సిబ్బంది గ్రామాలలో పర్యటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా హెచ్చరికలు జారీ చేయాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని కోరారు.





## తుఫాన్‌పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** మెంథా తుఫాన్‌పై అధికారులు అప్ర మత్తంగా ఉండాలని తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో గ్రామస్థాయి అధికారు లను ఉంచడం జరిగిందన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయా లలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే కంట్రోల్ రూమ్ లకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు అందుబాటు లో ఉంటారన్నారు. మూడు రోజులపాటు తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రజలు తుఫాన్ సమయంలో బయట తిరగరాదని, ఇళ్లలోనే ఉండాలని సూచించారు. పాడి రైతులు పశువులను సురక్షిత ప్రదేశాలలో ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండి మొరవ పోయే ప్రదేశాల్లోకి ఎవరు వెళ్లరాదని అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, వీఆర్వోలు 24 గంటలు అందుబాటులో ఉంటాం న్నారు. గ్రామాల్లో ఎక్కడైనా చెరువు కట్టలు, తూముల దగ్గర ప్రమాదం ఉంటే ప్రజలు సమాచారం ఇవ్వాలన్నారు.

## చెరువులు నిండాయి...అప్రమత్తంగా ఉండాలి

**యాదమరి మేజర్‌న్యూస్:** గత నెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులు దాదాపుగా నిండాయని,వాటి సమీప ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ పార్థసారథి అన్నారు.సోమవారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎంపిడిఓ వీరేంద్రతో కలసి మొంతా తుఫానుపై విలేఖరుల సమా వేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాలకు



మండలంలోని 59 చెరువులకు గాను 27 చెరువుల్లో నిండాయి అని అన్నారు.రాష్ట్రంలో భీభత్సంగా సృష్టిస్తున్న మోంతా తుఫాను మండలంలో దాని ప్రభావం అంతగా ఉండకపోవచ్చని ,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అయితే రెండు రోజులు పాటు తుఫాను ప్రభావం ఉన్న నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేశామన్నారు.క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని రెవెన్యూ, సచివాలయం సిబ్బందికి ఆద్దేశించామని అన్నారు.నీటి ప్రవాహం అధికంగా ప్రదేశాలలో హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేశామని..అక్కడ పోలీసు సిబ్బందిచే 24 గంటలూ పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు.ప్రతీ సచివాలయంలో మినీ జనరేటర్లును సిద్ధం చేశామన్నారు. చెరువులు, వాగుల వద్దకు చిన్న పిల్లలను పంపించకుండా తల్లి తండ్రులు కాదు జాగరూకతతో వ్యవహరించాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటికి సమస్య రాకుండా పంచాయతీ కార్యదర్శులకు మార్గదర్శకాలను జారీ చేశామని ఎంపిడిఓ వీరేంద్ర చెప్పారు.

## మొంథా తుఫాను పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**సత్యవేడు మేజర్ న్యూస్:** మొంథా తుఫాను పట్ల మండల అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా సత్యవేడు తహసిల్దార్ రాజశేఖర్ కోరారు.ఆదివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రానున్న మొంథా తుఫాను ప్రభావంతో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఆయన మండల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దారు రాజశేఖర మాట్లాడుతూ రానున్న నాలుగైదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు.



అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగ మండల కేంద్రంలో అందు బాటులో ఉండాలని ఆయన సూచించారు. మొంథా తుఫానును తేలికగా తీసుకోవద్దన్నారు.ఈనెల 27,28,29 తేదీలలో ఇది మరింత తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు తలెత్తే పరిస్థితులపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ శాఖకు సంబంధించిన స్థంబాలు,వాటి పరికరాలను ముందుగానే సమకూర్చుకొని విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. పైగా విద్యుత్ శాఖ సిబ్బంది వారి వారి ప్రాంతాలలో ఎల్లప్పుడూ అందుబాటులోఉండాలన్నారు. అలాగే చెరువుల నీటి నిల్వలు, తూముల పరిస్థితిని క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. వర్షాభావ ప్రాంతాలలో సురక్షిత నీటిని అందించేలా త్రాగునీటి ట్యాంకర్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో షణ్ముగం, పరిపాలన అధికారి త్రివిక్రమరావు,పిఆర్ ఏఈ ఇబ్రహీంఖాన్, ఎంఈఓ 2 ఉష,మండల వ్యవసాయ అధికారి మురళి, ఇరుగుళం పశువైద్యాధికారి డాక్టర్ దయాకర్, విద్యుత్ లైన్ మాన్ మురగయ్య తదితరులు పాల్గొన్నారు.